పద్మశాలి సంఘం భవనం కోసం కృషి



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ పద్మశాలి సంఘం భవనం నిర్మాణం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పద్మశాలి సంఘం నాయకులు ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సన్మానించారు.తమ కమ్యూనిటీకి సంఘం భవనం లేదని భవన నిర్మాణానికి సహకరించాలని కోరారు.స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ తన సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు.పద్మశాలి సంఘం భవనం కోసం నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పులిజాల రాజు, పున్న గోవర్ధన్, పులిజాలశ్రీనివాసులు, పున్న వెంకటేష్, చిలువేరు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం


నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

బుధవారం 12 ఏప్రిల్ 2023





భానుడి... సెగలు

ఏప్రిల్ నెల ప్రారంభంలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ సెగలు కక్కుతున్నాడు. గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువలో ఉండడంతో జనం అల్లాడిపోతున్నారు. బయటకు రావాలంటే జంకుతున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అత్యవసరమై తే తప్ప బయటకు రాకుండా జనం ఇండ్లకే పరిమిత అవుతున్నారు.

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాలో గత 7వ తేదీ నుండి వరుసగా గరిష్ట ఉష్ణోగ్రతలు 38.5, 38.8,38.5, 39.5, 40.0గా నమోదు అయ్యాయి. ఒక్క రోజు వ్యవధిలోనే ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీలకు పైగా పెరుగుతున్నాయి. గత నాలుగవ తేదీన 35.0 డిగ్రీల ఉన్న ఉష్ణోగ్రత ఐదవ తేదీన 37.0 గా నమోదయింది. దీంతో జనాలు అల్లాడిపోతున్నారు. పది రోజుల క్రితం వరకు అకాల వర్షాలతో వాతావరణంలో వరుసగా మార్పులు చోటు చేసుకోవడంతో మబ్బులు వచ్చి ఉష్ణోగ్రతలు తక్కువగా ఉన్నాయి. అనంతరం వరుసగా క్రమక్రమంగా పెరుగుతున్న ఎండలతో ఉక్క పోత, వేడికి తట్టుకోలేక జనం ఫ్యాన్లు, వాటర్ కూలర్లు, ఏసీలను వినియోగిస్తున్నారు. ఏసీలో ఉంటూ కొంత సేపు బయట ఎండలో తిరుగుతున్నారు. పెరిగిన ఉష్ణోగ్రతలతో అస్వస్థతకు గురవుతున్నారు. ఉపాధి పనులకు, వరి కోత పనులకు వెళ్లే కూలీలు వేడికి తట్టుకోలేక మధ్యాహ్నం కాస్త విశ్రాంతి తీసుకుని ఎండ తగ్గిన తర్వాత మళ్లీ పనులు ప్రారంభిస్తున్నారు. ఎండలు మండిపోతుండడంతో విద్యుత్ వినియోగం కూడా క్రమంగా పెరుగుతుంది. విద్యాసంస్థలు ఒంటిపూట బడులు నిర్వహిస్తున్న మధ్యాహ్నం పిల్లలను ఇంటికి తీసుకువచ్చే క్రమంలో తల్లిదండ్రులు పిల్లలు ఎండల బారిన పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వివిధ పనుల రిత్యా ఎండకు కొంతసేపు తిరిగిన నీరసం వస్తుందని ఎక్కువసేపు పని చేయలేని పరిస్థితిలో ఉన్నారు. ఏప్రిల్ నెల రెండో వారంలోనే పరిస్థితి ఇలా ఉంటే మే నెలలో ఎండలు ఏ విధంగా ఉంటాయోనని ఆందోళన వ్యక్తం అవుతుంది. దీనికి తోడు వాతావరణ శాఖ కూడా ఈ ఏడాది ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందన్న సమాచారంతో మరింత ఆందోళన చెందుతున్నారు.



గాలిలో తగ్గిన తేమశాతం

గాలిలో తేమశాతం తక్కువగా ఉండడం, విచ్చలవిడిగా ఏసీల వాడకం కూడా ఉష్ణోగ్రతలు పెరగడానికి కారణం అవుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. అయితే రోజు మొత్తంలో సరాసరి ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల నుండి 40 డిగ్రీల వరకు నమోదు అవుతున్నప్పటికీ మధ్యాహ్నం 12 నుండి రెండు గంటల వరకు 41.5 నుండి 42 డిగ్రీల వరకు గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతు న్నాయని అధికారులు పేర్కొంటున్నారు. నల్లగొండలో పీఏ పల్లి మండలంలో ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని, మిర్యాలగూడ డివిజన్ పరిధిలో తక్కువగా నమోదు అవుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

నిర్మానుష్యంగా ముఖ్యమైన కూడళ్లు

నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎంతో రద్దీగా ఉండే ప్రధాన రహదారులు సైతం మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జనం రాకపోకలు లేక బోసిపోతున్నాయి. గడియారం చౌరస్తా, భాస్కర్ టాకీస్, బస్టాండ్, హైదరాబాదు రోడ్డు, తదితర ప్రాంతాలలో జనాలు తక్కువగా కనిపిస్తున్నారు. వ్యాపార సముదాయాలైన ప్రకాశం బజార్, ఎస్ పి టి, ఎల్ పి టి మార్కెట్, హైదరాబాద్ రోడ్ లోని కొన్ని ప్రాంతాలు మధ్యాహ్నం సమయంలో కొనుగోలుదారులు లేక వెలవెలబోతున్నాయి. జిల్లా కేంద్రానికి వచ్చేవారు, ఇక్కడి నుండి రాకపోకలు సాగించేవారు మధ్యాహ్నం ప్రయాణం లేకుండా చూసుకుంటున్నారు. ఒక్కసారిగా పెరిగిన ఎండలతో ఉదయం పెద్దగా వేడి మీ అనిపించక పోయినా మధ్యాహ్న ఒంటిగంట తర్వాత ఎక్కువ ప్రభావం ఉంటుంది. దీనికి తోడు ఉక్కపోతే ఉండడంతో బయటకు వెళ్లడానికి వెనుకంజ వేస్తున్నారు. వడగాలులు వచ్చే అవకాశం కూడా ఉంటుందని వాతావరణ శాఖ సమాచారంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకొని అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని సూచిస్తున్నారు.

ఉష్ణోగ్రత వివరాలు...

గత పది రోజులుగా నల్లగొండ జిల్లాలో నమోదైన ఉష్ణోగ్రత వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఏప్రిల్ 1న గరిష్ట ఉష్ణోగ్రత 36.5 కనిష్ట ఉష్ణోగ్రత 21.4 కాగా 2న 35.0-21.0, 3న 36.5 - 22.0, 4న 35.0 - 22.4, 5న 37.0 -22.6, 6న 38.0-21.4, 7న 38.5-22.0, 8న 38.8-22.4, 9న 38.5-22.8, 10న 39.5,21.4, 11న 40.0 -22.1 గా నమోదైంది.

నరాల జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువ..
డాక్టర్ మాత్య నాయక్ - ఫిజీషియన్



బిపి షుగర్ ఉన్నవారు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు ఉదయం, సాయంత్రం మాత్రమే బయటకు రావాలి. లేనిపక్షంలో ఎండ వేడిమికి పక్షవాతం, నరాల జాబులు వచ్చే అవకాశం ఉంది. ఒక్కోసారి కిడ్నీలు కూడా పాడైపోతాయి. తెల్లటి దుస్తులను ధరించాలి. దేశీయ పానీయాలను త్రాగాలి. అవసరం ఉన్నా లేకున్నా రోజుకు 5 లీటర్ల నీరు తప్పనిసరిగా తాగాలి.

రైతాంగ పోరాటంలో ఏఐకేఎస్ పాత్ర చారిత్రాత్మకమైనది

- పార్లమెంటులో మద్దతు ధర చట్టం చేయాలి- ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి
- అమరవీరుల ఆశయాల సాధన కోసం పోరాటం - బండ శ్రీశైలం



నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

రైతాంగ పోరాటంలో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్)ది చారిత్రాత్మకమైన పోరాటమని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. రైతు సమస్యల పరిష్కారం కోసం స్వాతంత్రానికి పూర్వం 1936 లోనే ఏఐకేఎస్ ఏర్పడిందని పేర్కొన్నారు. ఏఐకేఎస్ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం దొడ్డి కొమరయ్య భవనం ఎదుట ఏఐకేఎస్ జెండా ఎగరవేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఓ పక్క స్వాతంత్ర్య ఉద్యమం, మరోపక్క రైతాంగ సమస్యలపై పోరాటం చేసిందని గోదారి పెరిలేకర్, ఆదివాసి పోరాటం, ఉన్నప్ప వాయిలార్, జబాగా పోరాటం, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసిన ఘనత ఏఐకేఎస్ కు ఉందని కొనియాడారు. ఓ పక్క రైతు సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే స్వాతంత్ర పోరాటంలోనూ వీరోచితంగా పోరాడిందని, నేటికీ రైతుల పక్షాన పోరాటం చేస్తూనే ఉందని పేర్కొన్నారు. ఇటీవలే ఢిల్లీలో రైతు వ్యతిరేక చట్టాలపై జరిగిన పోరాటంలో ఏఐకేఎస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. పార్లమెంటులో రైతుకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చట్టం తేవాలని, విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. అనేకరకాలుగా రైతాంగ సమస్యలపై పోరాడుతున్న అఖిల భారత కిసాన్ సభలో ప్రజలు విస్తృతంగా చేరి సమస్యల సాధన కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండా శ్రీశైలం మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై వీరోచిత పోరాటాలు చేస్తున్న చరిత్ర ఏఐకేఎస్‌కు ఉందన్నారు. కేంద్రంలోని మోడీ సర్కారు విధానాలకు వ్యతిరేకంగా వేలాది మంది రైతులు పోరాటం చేసి ప్రాణాలు కోల్పోయారని ఆవేద చెందారు. 13 నెలల పాటు ఢిల్లీలో పోరాటం చేసిన సందర్భంలో సుమారు 760 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని అయినప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. మద్దతు ధర చట్టం చేస్తానని లిఖితపూర్వక లేఖ ద్వారా హామీ ఇచ్చి సంవత్సరం గడిచిన ఆహామీని నెరవేర్చక పోగా రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. రైతులను, పేదలను, కార్మికులను భూములకు దూరం చేసే విధంగా ప్రభుత్వ విధానాలు కొనసాగుతున్నాయని కాకులను కొట్టి గద్దలకు వేసినట్టుగా కార్పోరేట్ వ్యక్తులకు, భూస్వాములకు, ధనవంతులకు సహకారం చేసే విధంగా సంపదను దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతాంగ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు, అమరవీరుల ఆశయాలకనుగుణంగా ఏ ఐ కే ఎస్ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు ఎండి. సలీం, సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డివైఎఫ్ఐ నాయకులు అశోక్ రెడ్డి, రైతు సంఘం పట్టణ కార్యదర్శి కుంభం కృష్ణారెడ్డి, వడ్డే వెంకటరెడ్డి, మందడి రామచంద్రారెడ్డి, గనిపెల్లి రాములు, సల్లోజు విష్ణుమూర్తి, సాటే వెంకటేశ్వర్లు, గడ్డం రాములు, లోకసాను జాన్ రెడ్డి, దండంపెల్లి యాదయ్య, కత్తుల ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

బిక్షమయ్యగౌడ్ ను పరామర్శించిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి

నవతెలంగాణ- ఆత్మకూర్ఎం



ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తల్లి బూడిద సత్తమ్మ ఇటీవల అనారోగ్యంతోమృతిచెందగా మంగళవారం మండలంలోని పారుపల్లి గ్రామంలోని బిక్షమయ్యగౌడ్ నివాసంలో బూడిద సత్తమ్మ చిత్రపటానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. బిక్షమయ్య గౌడ్, రాములు గౌడ్ లను ఆయన పరామర్శించి ప్రగాఢ సానుభూతి ని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ సర్పంచులులగ్గాని రమేష్ ,భాషబోయిన ఉప్పలయ్య, కోల సత్తయ్య రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ కోరే బిక్షపతి, పార్టీ మండల నాయకులు కే భాను ప్రకాష్, పంజాల వెంకటేష్, కాల్ మల్లేష్, ఎరుకల స్వామి, నాతి రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ఘంటసాలకు తిరుపతిలో సాహితీ పురస్కారం

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్



మండలకేంద్రానికి చెందిన గ్రామీణ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు ప్రపంచ తెలుగుసాహితి పురస్కారంతో ఘనసన్మానం పొందారు.తిరుపతి మహతి ఆడిటోరియంలో ఇటీవల అంతర్జాతీయ సాహితి సాంస్కృతిక సామా జిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 48 గంటల ఏకధాటి సంస్కృతి కార్యక్రమాలు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు కోసం నిర్వహించిన కార్యక్రమాలు మండలకేంద్రానికి చెందిన బుర్రి వెంకటేశ్వర్లు ఘంటసాల పాటలను పాడి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన వెంకటేశ్వర్లు ఘనసన్మానం పొందారు.తన ప్రతిభను గుర్తించిన కళవేదిక చైర్మెన్ డాక్టర్ కత్తిమండి ప్రతాప్, నిర్వాహకులు, వెంకటేశ్వర్లు, ప్రశంసాపత్రం, షీల్డ్, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు గుర్తింపు తెచ్చిన వెంకటేశ్వర్లును సూర్యాపేట జిల్లా నాటకాల సమాఖ్య అధ్య క్షులు కంబాల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గుంటి పిచ్చయ్య, కొట్టు లక్ష్మీ నారాయణ, గిలకత్తుల పుల్లయ్య,యాదగిరి పూర్ణశశికాంత్, ధనియాకుల వెంకటేశ్వర్లు, ఎలే నారాయణ, బెల్లంకొండ యాదగిరి అభినందించారు.

కనీస మద్దతుధర చట్టం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే జులకంటిరంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర అందేలా సమగ్ర మద్దతుధర చట్టం చేయాలని అఖిల భారత కిసాన్ సభ జాతీయ నాయకులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక రైతుసంఘం కార్యాలయంలో అఖిల భారత కిసాన్ సభ 88వ ఆవిర్భావం సందర్భంగా ఆయన జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.రైతులు ఎన్నో కష్టాలు పడి పంటలను సాగు చేస్తున్నాడని తీరా పంట అమ్ముకునే సమయంలో సరైనధర రాకపోవడంతో నష్టపోతున్నాడని వాపోయారు.పెట్టిన పెట్టుబడులు చేసిన కష్టానికి ప్రతిఫలం దక్కే విధంగా కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతుల చట్టం చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.వ్యవసాయానికి రైతులను దూరం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, రద్దు చేసిన చట్టాలు దొడ్డిదారిన అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు రైతులు అప్రమత్తంగా ఉండి రైతన్న వ్యతిరేక విధానాలపై బలమైన పోరాటాలు చేయాలన్నారు.రైతులకు అండగా దేశవ్యాప్తంగా అఖిల భారత కిసాన్ సభ ఏర్పడిందని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయచట్టాలను రద్దు చేయడంలో జరిగిన ఉద్యమంలో రైతు సంఘం కీలక పాత్ర పోషించిందన్నారు. రైతుల సంక్షేమం కోసం సంఘం పనిచేస్తుందన్నారు.రైతులు సంఘంలో ఉండి తమ సమస్యలను ఉద్యమాల ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, మూడావత్ రవినాయక్,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భవాండ్ల పాండు, వరలక్ష్మీ, పాదూరి శశిధర్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి,పగిడోజు రామ్మూర్తి, పాల్వాయి రాంరెడ్డి, చౌగాని వెంకన్న, కోటిరెడ్డి, వాడపల్లి రమేష్, లెంకల మాధవరెడ్డి, సోమయ్య రామారావు తదితరులు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ కమిటీల ఏర్పాటు

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

మండలపరిధిలోని ఉల్సాయిపాలెం గ్రామపంచాయతీలో సర్పంచ్ ప్రియాంక,ఉపసర్పంచ్ పార్వతిస్వామి ఆధ్వర్యంలో మంగళవారం బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా సర్పంచ్ ప్రియాంక మాట్లాడుతూ మన గ్రామంలో బాల్యవివాహాలు అక్రమదత్తత, భ్రూణ హత్యలు స్కూల్ డ్రాపవుట్‌ను నిర్మూలించాలన్నారు.ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు మన గ్రామంలో మన కమిటీ సభ్యులందరూ వెళ్లి కుటుంబసభ్యులకు విషయాన్ని వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పార్వతి స్వామి,డీసీపీయూ సిబ్బంది రమణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి ,సెక్రెటరీ మూర్తి, ప్రధానోపాధ్యాయురాలు లీలకుమారి, వార్డు సభ్యులు వెంకటమ్మ, వి.శివనాయక్, కో.ఆప్షన్ సభ్యులు లఘుపతి, ఏఎన్ఎం కవిత, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

మునగాల సీఐగా వీర రాఘవులు



నవతెలంగాణ-మునగాల

మునగాల సీఐగా వీర రాఘవులు మంగళవారం సర్కిల్ కార్యా లయంలో బాధ్యతలు చేపట్టారు.డీసీఆర్‌బీ నల్లగొండ నుండి వీరరాఘవులు మునగాల సర్కిల్ సీఐగా నియామకమయ్యారు.గతంలో మునగాల సీఐగా పని చేసిన ఆంజనేయులు కోదాడ టౌన్‌కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల సర్కిల్ పరధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు. మునగాల, నడిగూడెం,మోతె మండలాల ప్రజాప్రతి నిధులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల. నడిగూడెం ఎస్ఐలు లోకేష్,ఏడు కొండలు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

అదేవిధంగా బాధ్యతలు స్వీకరించిన సీఐకి పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.కోదాడకు బదిలీపై వెళ్తున్న సీఐ ఆంజనేయులుకు వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో మునగాల సర్పంచ్ చింతకాయలఉపేందర్, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేశ్, మునగాల, తాడువాయి సొసైటీ చైర్మెన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు,నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పల యుగంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళ దేశానికి ఆదర్శం

- జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగంధర్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఆరోగ్య మహిళా దేశానికి ఆదర్శమని జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగంధర్ అన్నారు.మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ఆమె జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఆరోగ్య మహిళ పథకం నిదర్శనమన్నారు.ఇల్లాలు బాగుంటేనే ఇండ్లు బాగుంటుందని,ఇండ్లు బాగుంటేనే గ్రామం బాగుంటుందన్నారు.గ్రామం బాగుంటేనే దేశం బాగుంటుందని సీఎం కేసీఆర్ ఆలోచించారన్నారు.ఈ రీతిగా అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్షాలకు కండ్లు కనిపించడం లేదని ఆరోపించారు.ఈ సందర్భంగా ఆమెను జెడ్పీటీసీఅనిత అంజయ్య ఆస్పత్రి సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు స్రవంతి, తహసీల్దార్ శేషగిరిరావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇంద్రసేనారావు, మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, ఉపాధ్యక్షుడు దంతాల వెంకన్న, దాసరి శ్రీను, సోషల్ మీడియా బాలుమల్లు రవి యాదవ్, ఆశాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంతంగా మండల పరిషత్ సమావేశం



నవతెలంగాణ- చిట్యాల

చిట్యాల మండల పరిషత్ సమావేశం ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు ఆయా శాఖల నివేదికలను చదివి వినిపించారు. కాగ ఈ సమావేశానికి సర్పంచులు సామిడి మోహన్ రెడ్డి, జనగాం రవీందర్, ఉయ్యాల సత్తయ్య, మర్రి జలంధర్ రెడ్డి, అద్దెల నర్సిరెడ్డి, బోయపల్లి వాణి శ్రీనివాస్ , ఎంపీటీసీ సభ్యులు, వైస్ ఎంపీపీ మర్ల అలివేలు రామ్ రెడ్డి, జడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి గౌడ్, ఎంపీడీవో బి. లాజర్, డిప్యూటీ తహసిల్దార్ రాగ్య నాయక్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆధ్వర్యంలో ఉచిత ప్యూరీఫైడ్ వాటర్ ఏర్పాటు



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో స్థానిక బస్‌స్టేషన్లు ఉచిత ప్యూరీఫైడ్ వాటర్‌ను మంగళవారం ఆర్డీఓ గోపిరామ్, డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్ ప్రారంభించారు. ప్రయాణికులకు చల్లని తాగునీరందించడం అభినందనీయం అన్నారు.వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరమని వారు అన్నారు. డిపో పరిధిలోని దేవరకొండ కొండ, మల్లేపల్లి బస్ స్టేషన్లలో ఈ ఉచితం మంచినీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు, ప్రయాణికులు పరిశుభ్రత పాటిస్తూ, నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భారతి భాయి, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు



నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

కుల, వర్గ, వర్ణ వివక్షలతో కూడిన నాటి సమాజంలో రుగ్మతలను దూరం చేసేందుకు చదువు ఒక్కటే సరైన మార్గం అని గుర్తించి ఆ దిశగా అకుంఠిత దీక్షతో కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు.మంగళవారం నల్గొండ పట్టణంలో గడియారం సెంటర్లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన మహనీయుడు పూలే అని అన్నారు. దేశ పౌరుల భవిష్యత్తుకై జీవిత కాలం పూలే చేసిన కృషి భారత సమాజంలో విప్లవాత్మక మార్పులకు బాటలు వేసిందని ఆయన అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాలకు తగిన గౌరవ దక్కాలంటే విద్య ఒక్కటే మార్గమని ఆయన అన్నారు. కలెక్టర్ టి వినయ్ క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలలో ప్రజలను ఎక్కువ సంఖ్యలో భాగస్వాములను చేయాలని వివిధ సంఘాల ప్రతినిధులను, నాయకులను ఆయన కోరారు. జిల్లా ఎస్.పి.అపూర్వ రావు, అదనపు కలెక్టర్ భాస్కరరావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య,మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్,రిటైర్డ్ ఐ. ఏ.ఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ బి.సి.,ఎస్.సి. సంఘాల నాయకులు చక్ర హరి రామరాజు, బొర్రా సుధాకర్, నేలి రఘుపతి, కత్తుల జగన్, వైద్యుల సత్యనారాయణ, పంకజ్ యాదవ్, దుడుకు లక్ష్మీనారాయణ,, కంది సూర్యనారాయణ, కొండూరు సత్యనారాయణ, గండిచేరువు వెంకన్న, పాలడుగు నాగార్జున, సోమ మల్లయ్య, శ్రీమతి పాలడుగు ప్రభావతి, బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమణాచారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



గొప్ప సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే
సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

బ్రహ్మనాధిపత్యాన్ని ప్రశ్నిస్తూ అంటరానితనానికి వ్యతిరేకంగా బాలికల చదువు కోసం తన జీవితాంతం అవిశ్రాంతంగా పనిచేసిన ఆధునిక సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి కొనియాడారు.మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా నల్లగొండ క్లాక్ టవర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల ప్రజల కార్మిక వర్గం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పైన వారి హక్కుల కోసం నిరంతరం పోరాడిన సంఘసంస్కర్త పూలే అని అన్నారు. సత్యశోధక సమాజాన్ని ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేశారని అన్నారు.అంటరానితనం, కులవివక్ష పైనే కాక వడ్డీ వ్యాపారుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారని మహిళా విద్య కోసం తన సతీమణి సావిత్రిబాయి పూలే కి చదువు నేర్పి మొట్టమొదటి బాలిక పాఠశాల ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. అలాంటి మహాత్ముని స్ఫూర్తితో ఇవాళ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాల పైన మతోన్మాదం పైన ఉద్యమించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సంపదను, సహజ వనరులను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులకు ధారా దత్తం చేస్తూ అణగారిన వర్గాల ప్రజల పైన కార్మిక వర్గం పైన తీవ్రమైన దాడి చేస్తుందని విమర్శించారు. ఈ నేపథ్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో మోడీ విధానాలను ప్రతిఘటించడానికి ప్రజలు సిద్ధం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బి. పరిపూర్ణాచారి, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, జంజిరాల శ్రీనివాస్,ఎస్ సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల టౌన్:వెనుకబడిన బడుగు బలహీన వర్గాల హక్కులు, మహిళల విద్యాభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేసిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి రావు పూలే అని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులుజిట్ట నగేష్ అన్నారు. చిట్యాలలో మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం లో కుల వివక్షత, అంటరాని తనం పై రాజీలేని పోరాటం చేసిన వారిలో పూలె దంపతులు అగ్రగణ్యులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)మండల నాయకులు నారబోయ్న శ్రీనివాసులు, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహ, వివిధ ప్రజా సంఘాల నాయకులు రుద్రారపు పెద్దులు, లడే రాములు, ఈసం రాజు, గుడిసె లక్ష్మి నారాయణ, మహేష్, రమేష్, శ్రీను,పురుషోత్తం, గణేష్, నర్సింహ, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల పట్టణంలో మహాత్మా జ్యోతిబాపూలే 197వ జయంతి సందర్భంగా విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు,మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎస్.కె ఇబ్రహీం,ఒబిసి డిపార్ట్మెంట్ మండల అధ్యక్షుడు జంపాల వెంకన్న,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ జిట్ట చిన్న స్వామి నాయకులు,తదితరులు పాల్గొన్నారు



జ్యోతిరావు పూలే మహనీయుడని బిఎస్‌పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి అన్నారు. జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా మంగళవారం మునిసిపల్ పరిధిలో శివనే గూడెం లో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేడి రాజు,శివనేనిగూడెం బూత్ అధ్యక్షులు రుద్రవరం కుమార్, మున్సిపాలిటీ నాయకులు గ్యార శేఖర్, ఏర్పుల నితిన్, ఎల్లమ్మ, అనిత, మారమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతి బాపూజీ జయంతి సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు కూరెళ్ళ శ్రీను ఆధ్వర్యంలోఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నబోయిన మహాలింగం , తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ రూరల్ : సామాజిక విప్లవకారుడు సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు జోతిభా పూలే స్ఫూర్తితో మనువాద విద్య విధానాన్ని ప్రతిఘటించాలని కామన్ స్కూల్ విద్యావిధానం కోసం కృషి చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. గడియారం సెంటర్లోని జ్యోతిరావు పూలే 197వ జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని మంగళవారం కెవిపిఎస్ ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఈ సమాజంలో ఉన్నటువంటి నిశ్చలమెట్ల కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేశారని సతీసహగమనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని బ్రాహ్మణవాదానికి వ్యతిరేకంగా పూజారి లేకుండా పెళ్లిళ్ల చేశారని అన్నారు. ఈ కార్యక్రమములో వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ ఐద్వా వ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలడుగు ప్రభావతి అరుణ మంజుల కరుణశ్రీ శ్రీ వేణి రాధిక తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా పెదగడియారం సెంటర్లో ఉన్న పూలే విగ్రహానికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోని అంటరానితనానికి గురై ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు నా జాతి అవమానాల గురికాకుండా ఉండాలంటే చదువుతోనే సాధ్యమని ఆయన చెప్పారు .

మహాత్మ జ్యోతిరావు పూలే 197 వ జయంతి మంగళవారం నల్లగొండ గడియారం సెంటర్లోని విగ్రహానికి సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు వారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సదాలక్ష్మి దుబ్బ కొండమ్మ ఓరుగంటి స్వామి జ్యోతి దేవుళ్ళ సాంబశివరావు బత్తుల స్టీఫెన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ నల్లగొండ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎల్వి. యాదవ్, నాయకులు బొంత రమేష్, కూరెళ్ళ విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, గోవు నాగరాజు, కొండేటి దయాకర్, వీర్ల పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీ కళాశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గణ శ్యామ్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు, అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయం లో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఆ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఎల్వి.యాదవ్ పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో బొంత రమేష్, కూరెళ్ల విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, గోగు నాగరాజు,కొండేటి దయాకర్, వీర్ల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మహాత్మా జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని వివిధ పార్టీలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి శంకుస్థాపన

మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని నకిరేకల్ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆయన విగ్రహానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే బడుగు, బలహీన వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించిన జ్యోతిబాపూలే మొదట తన భార్య సావిత్రిబాయి పూలేను విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణవాది పూలే అని కొనియాడారు.



సమాజ పునర్నిర్మాణానికి పూలే కృషి చిరస్మరణీయం: సీపీఐ(ఎం)

సమాజ పునర్ నిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పేర్కొన్నారు. పూలే జయంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక నర రాఘవరెడ్డి భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసమానతపై పోరాడిన ఆదర్శమూర్తి మహాత్మ జ్యోతిబాపూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా నాయకులు ఒంటెపాక కృష్ణ, నాయకులు యానాల కృష్ణారెడ్డి,బి ప్రకాష్ రావు, ఆది మల్ల సుధీర్ జీ బుచ్చి రాములు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో

పట్టణంలోని పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివక్ష లేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబాపూలే అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య , స్థానిక కౌన్సిలర్లు, మండల నాయకులు పాల్గొన్నారు..

కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో

మహిళలు చదువుకునేందుకు మార్గదర్శకుడై విద్య ఎవరి సొత్తు కాదని నిరూపించిన మహనీయుడు జ్యోతిబాపూలే అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య పేర్కొన్నారు. మంగళవారం పూలే జయంతిని పురస్కరించుకుని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరబోయిన నర్సింహ యాదవ్, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, జఠంగి వెంకట నర్సయ్య, యాస కర్ణాకర్ రెడ్డి, మహేశ్వరం నగేష్, మాచర్ల సైదులు, బొప్పని యాదగిరి, యువజన నాయకులు బొంబాయ్ శ్రీను, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, సురిగి జ్యోతి, ఒంటెపాక ప్రసాద్, ఇరుగు రవి, ఆవుల వేణు, పావిరాల సైదులు పాల్గొన్నారు.

దైద రవీందర్ ఆధ్వర్యంలో

సమానత్వ సమాజం కోసం జ్యోతిబాపూలే కురిచేసారని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు. మంగళవారం పూలే జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్ , దైద స్వప్న, మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, నాయకులు యం.డి యూసుఫ్ , బీరవోలు ఉపేందర్ రెడ్డి , చింతల శ్రీనివాస్ యాదవ్ , అబ్దుల్ మజీద్ , దీకొండ ధనమ్మ , చెనగోని రాజశేఖర్ గౌడ్ , చెరుపల్లి సైదులు , పశుపతి , దైద సురేష్ , వంటెపాక సతీష్ , నల్గొండ సాయి , శ్రవణ్ , పందిరి సతీష్ , రాపోలు నగేష్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య ఆధ్వర్యంలో

మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గుణగంటి రాజు, నాయకులు పుల్లయ్య, కొత్తపల్లి సైదులు అలుగుబెల్లి మహేందర్ రెడ్డి, నోముల రవికుమార్, వెంకటేశ్వరరావు, భయ్యా ముత్తయ్య, జిల్లా నాగయ్య, కొత్తపల్లి ఎల్లయ్య, పందిరి నాగయ్య పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని నకిరేకల్ మెయిన్ సెంటర్లో మంగళవారం డీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మేడి ప్రియదర్శిని, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి విజయ్, చిట్యాల మండల ప్రధాన కార్యదర్శి మేడి రాజు, కేతాపల్లి మహిళా కన్వీనర్ శృతి, మండల బివిఎఫ్ కన్వీనర్ శివ, సినియర్ నాయకులు గ్యార శేఖర్, నితిన్, వినయ్ మల్లేష్ పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ కో కన్వీనర్ యాతాకుల అంజయ్య

భువనగిరి పార్లమెంటు కమిటి కార్యనిర్వాహణ కార్యదర్శి నక్కరాంబనేష్ ముదిరాజు, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి క్రృష్ణారెడ్డి, మండల మాజి ప్రదానకార్యదర్శి దోమ్మాటి సైదులు , రాచకొండ లింగయ్య పాల్గొన్నారు.

ఫూలే ఆశయాలు సాధించినప్పుడే నిజమైన నివాళి

•జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే జూలకంటి



నవతెలంగాణ-మిర్యాలగూడ

మహాత్మాజ్యోతిరావుపూలే ఆశయాలను సాధించినప్పుడే ఆయనకు నిజమైన నివాళులర్పించిన వారమవుతామని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.జ్యోతిరావుపూలే జయంతి వేడుకల్లో భాగంగా మంగళవారం సాగర్‌రోడ్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదికి ఒకసారి దండ వేసి దండం పెట్టి వెళ్లిపోవడం సరైనది కాదన్నారు.ఆయన చూపిన మార్గాన్ని, ఆలోచనలను అమలు చేయాలని అప్పుడే నిజమైన నివాళులర్పించినట్టవుతుందన్నారు.మహనీయుల ఆశయాలను సాధించాలని కోరారు.చదువుతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు.పూలే చూపిన మార్గాన్ని ఎంచుకొని వాటి సాధన కోసం ఉద్యమాలు చేయాలన్నారు .ఆయన సేవలు సేవలు స్ఫూర్తిదాయకమ న్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రవినాయక్,భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, పోలేబోయిన వరలక్ష్మి, గోవర్ధనమ్మ ఆయ్యూబ్, రెమిడాల పరుశరాములు, దేవయ్య, రామారావు, ఏసు, పులమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం



నవతెలంగాణ-మిర్యాలగూడ

పేదింటి ఆడబిడ్డల సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు.మంగళవారం స్థానిక ఏఆర్సీ ఫంక్షన్‌హాల్‌లో మిర్యాలగూడ నియోజకవర్గంలోని 394 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ,షాదీముబారక్ చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని చెప్పారు.ఆడబిడ్డల పెండ్లిండ్ల కోసం అప్పుల పాలవుతున్న తల్లిదండ్రుల కోసం కుటుంబ సభ్యుడిగా అన్నగా, పెద్దన్నగా లక్ష రూపాయలు అందించి ఆదుకుంటున్నారని చెప్పారు.తెలంగాణ ఆడబిడ్డలు అందరూ కేసీఆర్‌కు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అగ్రోస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి,మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, వైస్‌చైర్మెన్ కుర్ర కోటేశ్వరరావు, ఎంపీపీలు నూకల సరళ హనుమంతరెడ్డి, నందిని, బాలాజీనాయక్, జెడ్పీటీసీ లలిత హాతీరాంనాయక్ ,కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తెలంగాణలో పరుగులు పెడుతున్న అభివృద్ధి



• ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఏళ్ల నుంచి మనల్ని పాలించిన పాలకులు అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిలో వేగంగా పరుగులు పెడుతుందని ఎమ్మెల్సీ, రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు . నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక లక్ష్మీగార్డెన్స్ వద్ద నిర్వహించిన బీఆర్ఎస్ టూటౌన్ ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 2018 ఎన్నికలలో నల్లగొండ జిల్లాలో ఉన్న లావు, ఎత్తు ఉండి అహంకారం, పైసల మస్తీ ఉన్న వారు తామే గెలుస్తామని గప్పాలు కొట్టారని, సీఎం కేసీఆర్ నల్లగొండ నియోజకవర్గాన్ని తానే స్వయంగా అభివృద్ధి చేస్తానని చెప్పడంతో ప్రజలు విశ్వసించి టీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. తదనంతరం నల్లగొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు ఉచిత విద్యుత్, ఎరువులు, నీళ్లు ఇవ్వడంతో దేశంలోనే తెలంగాణ ధాన్యం ఉత్పత్తిలో నెంబర్ వన్గా నిలిచిందన్నారు. ప్రస్తుత సీజన్లో రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా 56 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించారని, ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ దేశంలో జిల్లా కేంద్రంలో ఒక రోజులోనే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులకు అందుబాటులోకి తెవడం జరిగిందన్నారు. రేషన్ బియ్యం కేంద్రం దేశ వ్యాప్తంగా 2011లో 80 కోట్ల మందికి ఇస్తే ప్రస్తుతం కూడా అదే 80 కోట్ల కుటుంబాలకే ఇస్తుందన్నారు. అదే తెలంగాణ ప్రభుత్వం కేంద్రం తెలంగాణలో ఇస్తున్న కుటుంబాలతో పాటు మరింత మందికి రేషన్ అదజేస్తున్నామన్నారు. రానున్న రోజులలో ఇళ్లు లేని వారికి గృహలక్ష్మీ పథకం కింద ప్రతి కుటుంబానికి రూ. 3లక్షలు ఇవ్వనున్నామన్నారు. రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరూ అభివృద్ధి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలిచి కేసీఆర్‌ను హాట్రిక్ సీఎంను చేయాలని కోరారు. గిడ్డంగుల సంస్థ చైర్మన్, కళాకారుడు సాయిచంద్ ఆలపించిన పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడిసైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, చీర పంకజ్ యాదవ్, మాలే శరణ్యారెడ్డి, జి.వెంకటేశ్వర్లు, కటికం సత్తయ్యగౌడ్, గోలి అమరేందర్‌రెడ్డి, బోనగిరి దేవేందర్, రావుల శ్రీనివా(సె)డ్డి, యామ దయాకర్, గోగుల శ్రీను, జిల్లా శంకర్, పూజిత శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నల్లగొండలో సీడీఎంఏ ఆకస్మిక పర్యటన

•అభివృద్ధి పనుల పరిశీలన

•కేటీఆర్ రాకకు ముందస్తుగా తనిఖీ



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) డాక్టర్ ఎన్. సత్యనారాయణ మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రానికి వచ్చారు. నల్లగొండ పట్టణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి, శంకుస్థాపన పనులను పరిశీలించారు. త్వరలో నల్లగొండ జిల్లా కేంద్రానికి రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కే. తారక రామారావు విచ్చేసి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలతోపాటు పలు పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా సీడీఎంఏ సత్యనారాయణ నల్లగొండ పట్టణంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న చర్లపల్లి లోని అర్బన్ పార్క్, హైదరాబాద్ రోడ్డు, ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్మించిన నిరాశ్రయుల భవనం, దేవరకొండ రోడ్డులోని రైతు బజార్లను తనిఖీ చేశారు. అదేవిధంగా హైదరాబాద్ రోడ్ లోని మర్రిగూడ జంక్షన్ లో శంకుస్థాపన చేయనున్న ఫ్లై ఓవర్, గడియారం చౌరస్తాలోని కళాభారతి నిర్మాణాలకు శంకుస్థాపన చేసే స్థలాలను గుర్తించి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అధికారులు, కాంట్రాక్టర్ తో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కుషఖ్ గుప్తా, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ రమణాచారి, టి యు ఎఫ్ఐడిసి ఎస్ఈ కే. వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఈఈ రాములు, డిఇలు వెంకన్న, అశోక్, నరసింహారెడ్డి, ఈఈ లు దిలీప్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ వాసికి ఇస్రో యంగ్ సైంటిస్ట్ అవార్డు



నకిరేకల్:ఇస్రో ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన యువిక 2023 యంగ్ సైంటిస్ట్ అవార్డు కు పట్టణంలోని న్యూ విజన్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కే శివాజీ రెడ్డి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన విద్యార్థి సన్మాన కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం నాగయ్య పాల్గొని అవార్డు కు ఎంపికైన విద్యార్థి, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ న్యూ విజన్ పాఠశాలలో నిర్వహించే సైన్స్ ప్రాజెక్టు, డిబేట్స్ అవగాహన తరగతుల వల్ల ఈ విజయం సాధించడం జరిగిందని శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా నుండి ఒక్కరే ఎంపిక

దేశవ్యాప్తంగా ఇస్రో వారు అన్ని రాష్ట్రాల నుండి మొత్తం 350 మందిని యంగ్ సైంటిస్ట్ అవార్డుకి ఎంపిక చేయగా మొత్తం తెలంగాణ నుండి కేవలం ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు విద్యార్థులలో ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి కేవలం ఒకే ఒక విద్యార్థి తమ (న్యూ విజన్ స్కూల్) నుండి ఎంపికయ్యారని అలాగే మే 14 నుండి 26వ తేదీ వరకు హైదరాబాద్ నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ లో జరిగే మిగతా యంగ్ సైంటిస్ట్ ఇంట్రక్షన్ క్యాంపు ప్రోగ్రాంకు ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి అశోక్, యాజమాన్యం తెలియజేశారు.

రైతు సంక్షేమమే ధ్యేయంగా పాలన

•ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నల్గొండ కలెక్టరేట్ :రైతు సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్గొండ పట్టణం అర్జాల బావి లో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి,జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి 2022-23 సంవత్సరం లో మొట్ట మొదటి గా అర్జాల బావి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించు కోవటం జరిగిందని తెలిపారు.రైతు సంక్షేమమే ధ్యేయం గా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు.రైతులకు సాగు నీరు,ఉచిత విద్యుత్,పెట్టు బడి సాయం అంద చేయడం తో అధిక ధాన్యం ఉత్పత్తి తో దేశం లోనే రాష్ట్రం ముందంజ లో వుందని ఆయన అన్నారు.రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్,రైతులకు ఎకరానికి 10 వేల రూ ల పెట్టు బడి సాయం కింద అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం ఆదేశాల ననుసరించి జిల్లాలో ధాన్యం కొను గోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రం లో రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని,కొనుగోలు కేంద్రాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.జిల్లాలో యాసంగి లో 278 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయ నున్నట్లు,ఇంకా అవసరం ను బట్టి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించటం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్(రెవెన్యూ) భాస్కర్ రావు మాట్లాడుతూ తాలు లేకుండా నాణ్యతా ప్రమాణాలు ,తేమ శాతం పాటించాలని,కొనుగోలు చేసిన మూడు రోజుల్లో ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో చెల్లింపు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,డి.అర్.డి. ఓ కాళిందిని,జిల్లా సహకార అధికారి రాజేందర్ రెడ్డి,జిల్లా పౌర సరఫరాల డి.యం.నాగేశ్వర రావు,అర్.డి. ఓ జయ చంద్ర రెడ్డి,పి.



ఏ.సి.ఎస్.చైర్మన్ నాగ రత్నం రాజు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన కలెక్టర్....

నల్గొండ మండలం చందన పల్లి లో పీఏసీఎస్ చిన్న సూరారం లో ఐ.కె.పి.ద్వారా ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి మంగళవారం ప్రారంభించారు.రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,డి.అర్.డి. ఓ కాళిందిని,జిల్లా సహకార అధికారి రాజేందర్ రెడ్డి,జిల్లా పౌర సరఫరాల డి.యం.నాగేశ్వర రావు,అర్.డి. ఓ జయ చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

మనువాద గులాంగిరిపై పోరాడిన మహాత్ముడు ఫూలే

నవతెలంగాణ-సూర్యాపేట

మనువాద గులాంగిరి పై పోరాడిన మహాత్ముడు జ్యోతిరావుఫూలే కేజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. జ్యోతిరావుఫూలే జయంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్గూరి గోవింద్, జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు గునగంటి కృష్ణ, గుండగాని శ్రీనివాస్, బోడ సైదులు, సైదులు పాల్గొన్నారు.



కోవిడ్ ముందస్తు మాక్‌డ్రిల్

నవతెలంగాణ-తిరుమలగిరి

కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు ప్రాథమికఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఆరోగ్య సిబ్బంది మాక్‌డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ ప్రజలు కొవిడ్ పట్ల నిర్లక్ష్యం చేయకుండా సామాజిక దూరం, మాస్క్ ధరించడం, శానిటైజర్ వాడడం పాటించాలన్నారు. అవసరమైన వారికి కరోనా పరీక్షలు నిర్వహిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాలోతు బిచ్చునాయక్, డాక్టర్ వాసవి, సూపర్‌వైజర్ స్వరూప కుమారి, రేణుక, నాగమణి, తేజస్విన్న, బొబ్బిలి మహేష్ కుమార్ పాల్గొన్నారు.



గొప్ప దార్శనికుడు జ్యోతిరావుఫూలే

- వివక్షలేని సమానత్వ సమాజం కోసం అహర్నిశలు కృషి
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

దేశానికి వెలుగు ప్రసాదించిన మహనీయుడు మహాత్మాజ్యోతిబా ఫూలే అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జ్యోతిబాఫూలే జయంతి సందర్భంగా సూర్యాపేటలోని ఫూలే విగ్రహానికి మంత్రి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ ఎస్.వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ సామాజిక దార్శనికుడుగా, సంఘసంస్కర్తగా, వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన క్రాంతికారుడు ఫూలే అని స్మరించుకొన్నారు. వివక్షలేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబాఫూలే అని కొనియాడారు. 2014కు ముందు పాలించిన పాలకులు ఫూలే ఆశయ సాధనకు వ్యతిరేఖంగా పాలన కొనసాగిస్తే, జ్యోతిబా ఫూలే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు. సబ్బండవర్గాల సాధికారత, సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషి దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. వెనకబడినవర్గాల విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిబాఫూలే బీసీ సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థను ఏర్పాటుచేసి, అన్ని నియోజకవర్గాల్లో బీసీ గురుకులాలు నెలకొల్పిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బాలికల కోసం ప్రత్యేక గురుకులాలను స్థాపించిందన్నారు. మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చర్యలు చేపట్టిందని చెప్పారు. బలహీనవర్గాల విద్యార్థుల విదేశీ ఉన్నత విద్యాభ్యాసానికి ఫూలే బీసీ విదేశీ విద్యానిధి పథకం కింద ఒక్కొక్కరికి రూ.20 లక్షల వరకు ఆర్థికసాయం అందజేస్తున్నామని పేర్కొన్నారు. బహుజనుల కోసం ప్రత్యేకంగా ఆత్మగౌరవ భవనాలను నిర్మించిన కేసీఆర్ పభుత్వం బీసీ వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని వివరించారు. ముందుగా కలెక్టర్ వెంకట్రావ్, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జా దీపిక, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ మాట్లాడుతూ జ్యోతిబాఫూలే స్ఫూర్తితో ప్రభుత్వం ఎన్నో పథకాలను పెట్టి బడుగు బలహీనవర్గాలను ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు ఈరోజు మేము ఇలా ఉండటానికి కారణం ఆ మహాత్ముడి ఆశయాలేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు పాటిల్ హేమంత కేశవ్, ఎస్.మోహన్‌రావు, వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్, డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్, మాజీ మున్సిపల్ చైర్మెన్ జుట్టుకొండ సత్యనారాయణ, కార్మికనాయకులు వైవీ, బీసీసంక్షేమసంఘం నాయకులు సత్యనారాయణ పిల్లే, చల్లమల్ల నర్సింహ, శారదాదేవి, ఎమ్మార్పీఎస్ నాయకులు చినశ్రీరాములు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమళ్ళ హస్సేన్, తప్పెట్ల శ్రీరాములు, స్థానిక కౌన్సిలర్ కక్కిరేణిశ్రీనివాస్, పట్టణ కౌన్సిలర్లు తాహేర్‌పాషా, రాజేష్, అభినయ్, జ్యోతి శ్రీవిద్య, మున్సిపల్ కమీషనర్ రామానుజులరెడ్డి, ఆర్డీవో రాజేంద్రకుమార్,





బీసీ సంక్షేమ అధికారి అనసూయ, డాక్టర్ రామూర్తి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాజ్యోతిరావుఫూలే జీవితం స్ఫూర్తిదాయకం

సూర్యాపేట: సామాజిక ఉద్యమకారులు మహాత్మ జ్యోతిరావు ఫూలే జీవితం నేటితరానికి స్ఫూర్తి దాయకమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన మహాత్మాజ్యోతిబాఫూలే జయంతినుద్దేశించి ఆయన మాట్లాడారు. సామాన్య కుటుంబంలో పుట్టిన ఫూలే ఈ దేశంలో తరతరాలుగా అట్టడుగు వర్గాలు అనుభవిస్తున్న దోపిడి, పీడన, వివక్షలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించారని ఆయన సేవలను కొనియాడారు. దేశం అభివృద్ధి కావాలంటే కేవలం విద్య ద్వారానే సాధ్యమవుతుందని నమ్మి విద్య ప్రజలందరికీ దక్కాలని ఆశ్రమ పాఠశాలలు నిర్వహించి చదువు చెప్పారన్నారు. నేటి యువత ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోటగోపి, జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండవెంకటేశ్వర్లు, ఎల్గూరి గోవింద్, జిల్లపల్లి నర్సింహారావు, వీరబోయిన రవి, చిన్నపంగనర్సయ్య, కల్లుగీత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, జిల్లా నాయకులు గుండగాని శ్రీనివాస్, మల్లయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



చెప్పనివి కూడా చేస్తున్నాం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఎన్నికల హామీలలో చెప్పినవన్నీ చేస్తున్నామని, తాము హామీ ఇవ్వని పనులు కూడా చేస్తున్నామని బీఆర్ఎస్ జిల్లా నాయకులు మామిడి అంజయ్య అన్నారు. మండలపరిధిలోని మహ్మదాపురంలో మండల అధ్యక్షుడు దొంగలు యుగంధర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు న్యాయం చేకూరుస్తున్నారని అన్నారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాయని, ఇంతా చేస్తుంటే ప్రతిపక్షాలు పనికిరాని విమర్శలు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దంతాల వెంకన్న, జిల్లా నాయకులు సముద్రాల రాంబాబు, సర్పంచ్ కొండేటి రజనిసుధాకర్, మాజీ ఎంపీటీసీ బిట్టు వెంకన్న, గ్రామ అధ్యక్షులు భూక్యా వీర్య, ఉపసర్పంచ్ భూక్య లాలు, వార్డు సభ్యులు సైదా, ఆదాం, దేవిలి, సత్యమయ్య, రమేష్, మురళి, మురహరి, వెంకన్న ఆరోగ్యం, శ్రీకాంత్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులు ఆర్థికంగా బలోపేతం కావాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రెండో విడత గొర్రెలు తీసుకున్న లబ్ధిదారులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గొర్రెలు తీసుకునే లబ్ధిదారులు వాటిని సక్రమంగా చూసు కుంటూ ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ప్రభుత్వం అందిస్తున్న చేయూతతో కుటుంబాలు పరిపుష్టం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శాంతకుమారి తహసీల్దార్ వజ్రాలజయశ్రీ, ఎంపీఓ లావణ్య, వెటర్నరీ డాక్టర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కొండమల్లేపల్లి పట్టణంలో ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు జెడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగంధర్‌రెడ్డి సాయంత్రం మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీ ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, ఎన్. రాంబాబునాయక్, ఎలిమినేటి సాయి, ఉపసర్పంచ్ గంధం సురేష్, నజీర్ మౌలానా, వసుకుల కాశయ్య మైనార్టీ మత పెద్దలు ఎంఎ సలాం, ముజీఫ్, గౌస్, ఎంఎ నజీర్, ఎండి ఖాదర్, తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యూరీఫైడ్ వాటర్ అందించాలని వినతి

నవతెలంగాణ-మఠంపల్లి

మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో విద్యార్థులకు తాగేందుకు ప్యూరీఫైడ్ వాటర్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలువురు మంగళవారం మండల విద్యాధి కారి చత్రునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తాగేందుకు ప్యూరీఫైడ్ వాటర్ లేక, ఇంటి వద్ద నుండి పాఠశాలకు వచ్చే పిల్లలు ఇంటినుండి తెచ్చు కుంటున్నారని, కొందరు బయట కొనుక్కొని తాగుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే తాగునీటి సమస్య తీర్చాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పోతబత్తిని శ్రీనివాస్, ఎస్‌డి.రస్‌మియా, హుస్సేన్ ఉన్నారు.





సూక్ష్మ కళాకారుడు నరేష్‌ను అభినందించిన కలెక్టర్

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణానికి చెందిన జాతీయకళా రత్న అవార్డు గ్రహీత వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత వెగ్గళం నరేష్‌ను మంగళవారం కలెక్టర్ ఎస్.వెంకట్రావు చేత అభినందనలు అందుకున్నారు. మహాత్మా జ్యోతిరావుఫూలే జయంతిని పురస్కరించుకొని ... ఒక అంగుళం సుద్ద ముక్కపై ఫూలే చిత్రాన్ని చెక్కాడు. అనంతరం కలెక్టర్‌కు ఆ ప్రతిమను అందించారు. నరేష్‌ను కలెక్టర్ అభినందించి ఏప్రిల్ 14న జరిగే బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి తప్పనిసరిగా రావాల్సిందిగా కలెక్టర్ ఆహ్వానించారు. ఈ కళారూపంతో నరేష్‌చారి మహనీయులపై తన ప్రేమను మరోసారి చాటుకున్నాడు. గతంలో నరేష్‌చారి సూక్ష్మ వస్తువులపై రాజకీయ నాయకుల, ప్రజాప్రతినిధుల, సినీ కళాకారుల, దేవుళ్ళ, ప్రముఖ వ్యక్తుల ప్రతిమలు చెక్కి మన్నాలను పొందాడు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా చూడాలి

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా అధికారులు చూడాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యపై అధికారులు సక్రమంగా ఉండే పని చేయాలన్నారు. సమావేశం దృష్టికొచ్చిన సమస్యలు మళ్లీ పునరావతం కాకుండా చూడాలన్నారు. ప్రభుత్వం అందజేసే రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పశు వైద్యాధికారితో మాట్లాడుతూ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో లబ్ధి పొందే గొర్రెల మేకల పెంపకం దారుల వివరాలను మండల వ్యాప్తంగా ఆన్లైన్ చేయకపోవడం వల్ల 581మంది లబ్దిదారులకు అన్యాయం జరుగుతుందన్నారు. గత వైద్యాధికారులు ఆన్లైన్ చేయని తప్పిదం వల్ల నష్టం జరిగిందని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, న్యాయం జరిగేలా చూస్తానని పశు వైద్యాధికారి డాక్టర్ అర్జున్ తెలిపారు. యాసంగి వరి కోతలు ప్రారంభ అవుతున్న సందర్భంగా త్వరలో, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైతులకు, హమాలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల ద్వారా అందించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు నాణ్యమైన ధాన్యమును తీసుకువచ్చి రైతులకు ప్రభుత్వం అందించే ఉత్తమ ధరను అందేలా చూడాలన్నారు రామన్నగూడెం గ్రామానికి మిషన్ భగీరథ పైపులైన్ పూర్తి కానుందన, త్వరగా పూర్తి చేయాలని కో ఆప్షన్ సభ్యులు కోరారు. మత్స్యకారుల సభ్యత్వ నమోదు కార్యక్రమం, చెరువుల నిర్వహన గురించి సభ దృష్టికి తీసుకు వచ్చారు. ఇటీవల వైరల్ అయిన మిషన్ వాత్సల్య కార్యక్రమం గురించి ప్రశ్నించగా, ప్రభుత్వం నుంచి ఎటువంటి మార్గదర్శకాలు జారీ కానందున దరఖాస్తులను స్వీకరించడం లేదని సీడీపీవో శ్రీజ తెలిపారు వివిధ శాఖలు చెందిన అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో, వైస్ ఎంపీపీ మారిపెద్ది భవానీశ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో ఉమేష్, ఎంపీవో ఉపేందర్, నాయబ్ తహశీల్దార్ కంట్లమయ్య వ్యవసాయ అధికారి శరత్ చంద్రారెడ్డి, పంచాయతీరాజ్ డీఈ కొండయ్య, ఏఈ మహేష్, శ్రీకాంత్ సీహెచ్వో చరణ్, ఏపీఎం మల్లేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





ఐకమత్యంతో ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి

- ఎమ్మెల్సీ అలుగుబల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట


తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ ఐకమత్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్సీ అలుగుబల్లి. నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కిరాణం అండ్ మర్చంట్ అసోసియేషన్ భవనంలో జరిగిన తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ద్వితీయ మహాసభలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. పెన్షనర్స్‌కి జీతాలు, డీఏలు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు అరుణ, సీతారాము, సోమయ్య, రవికుమార్, శ్రీనివాస్‌రావు, కనకమల్లు, బొమ్మిడి లక్ష్మీనారాయణ, రంగయ్య, సోమయ్య, అనిల్‌కుమార్, యాదగిరిరావు, రాంబాబు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ మార్కెట్ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఇటీవల కాలంలో నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాగండ్ల శ్రీధర్‌ను సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రైతు సంఘం రాష్ట్ర నాయకులు పారెపల్లి. శేఖర్ రావు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ ఎల్లప్పుడూ రైతాంగానికి అందుబాటులో ఉంటూ, సకాలంలో రైతులకు కావలసిన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలని దళారీ వ్యవస్థని రూపుమాపాలని కోరారు. సబ్సిడీపై వచ్చే వ్యవసాయ పరికరాలను క్షేత్రస్థాయిలో రైతులకు అందించేలా చూడాలన్నారు. మార్కెట్ పరిధిలోని వ్యవసాయ పంట పొలాలకు వెళ్లే లింక్ రోడ్ల అభివృద్ధి కొరకు వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ నాయకులు కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి, పాతూరి శ్రీనివాసరావు తాడోజు శ్రీనివాసు, కొండపల్లి వరలక్ష్మి, పొనుగోటి శ్రీనివాసరావు, ఎడ్ల సైదులు అనిగంటి మీనయ్య గుర్రం ఏసు శ్రీను తదితరులు పాల్గొన్నారు.


అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఉద్యోగాల కోసం పోరాడటం మన నైతిక బాధ్యత

నవతెలంగాణ -ఆలేరుటౌన్

విద్యార్థులు యువత కొట్లాడి తెచ్చుకున్నతెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని, ఉద్యోగాల కోసం పోరాటం మన నైతిక బాధ్యత అని వైయస్సార్ తెలంగాణ ఆలేరు నియోజకవర్గం ఇన్‌చార్జి గ్యార నరేష్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం రహదారి బంగ్లా వద్ద టి పాస్ లోగో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో తోటకూరి రవి, షేక్ జానిమీయ,దండు మహేందర్, పానుగంటి భాస్కర్,రాగాల్ల విజయ్,కొంపల్లి సందీప,గుగ్గిళ్ల సుధాకర్,గందమల్ల ధీరజ్ , తోటకూరి రమేష్,కే .రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని 10వ వార్డుకు చెందిన ఎమ్మా బిక్షపతి, రామజీపేట మనిమ్మ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సందర్శించి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు 50 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాస్, మాజీ ఎంపీటీసీ జైనుద్దీన్, ఉప అధ్యక్షులు దాడిగే అనిల్, యూత్ కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు కలకుంట్ల లోకేష్, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి బాబా,చుక్క రామస్వామి, కంటెస్టెడ్ కౌన్సిలర్ చుక్క పర్శరాములు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావుపూలే బాటలో నడవాలి



● భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ - భువనగిరి

మహాత్మా జ్యోతిబా పూలే దార్శనికుడని, అలాంటి మహనీయులు వేసిన బాటలో ఇప్పుడు అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నామని భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 197 వ జయంతి వేడుకలు పట్టణంలోని జగదేవ్ పూర్ చౌరస్తా వద్ద ఘనంగా జరిగాయి. భువనగిరి శాసనసభ్యులు, మునుగోడు శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణా రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, జెడ్పీటీసీలు కె.నగేష్, బీరు మల్లయ్య, అనురాధ, ఎంపీపీనరాల నిర్మల, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, అధికారులు మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ. జ్యోతిబా పూలే చదువు గొప్పతనం గుర్తించి పాఠశాలలు స్థాపించి స్త్రీ విద్య, బడుగు, బలహీన, అణగారిన వర్గాల కోసం ఆయన నిరంతరం పాటుపడ్డారన్నారు. మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జ్యోతిబా పూలే ఆదర్శవాది అని, సమాజం, వ్యవస్థ బాగు కోసం ఆయన పాటుపడ్డారని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఆచరిస్తూ ముందుకు వెళ్లాలన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జ్యోతిబా పూలే విద్యతోనే చైతన్యం వస్తుందని గ్రహించి విద్యను ఒక శస్త్రంగా వాడారని, దాదాపు రెండు వందల సంవత్సరాల క్రితమే అప్పటి సమాజంలో తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు చెప్పి అధ్యాపకురాలిగా తీర్చిదిద్దారని తెలిపారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ అందరివారని, అత్యున్నతంగా గౌరవింపబడే మహనీయులన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆంజనేయులు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బికూనాయక్, జడ్పీటీసీలు కె.నగేశ్, బీరు మల్లయ్య, అనురాధ, ఎంపీపీ నిర్మల, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్ వివిధ బిసి, దళిత, మైనారిటీ సంఘాల ప్రతినిధులు మిర్యాల శ్రీనివాస్, మాటూరి అశోక్, బంటు రామచంద్రయ్య, బర్రె జహంగీర్, కడారి వెంకటేష్, రావుల రాజు, కొత్త నరసింహస్వామి, దేవరకొండ నరసింహ చారి, కొత్త బాలరాజు, బలరాం, ఏశాల అశోక్, కృష్ణ, వసంత, నరసింహ గౌడ్, కల్లూరి మల్లేశ్, జూపల్లి రవీందర్, వెంకటేశ్వర్లు, సంతోష్ కుమార్, సురేష్, శ్రీకాంత్, మాయ కృష్ణ, అతహర్, మాటూరి బాలరాజు , కొత్త బాలరాజు, కొత్త నరసింహాచారి, తంగేళ్ల రవికుమార్, వసంత, నరసింగరావు తదితరులుమాట్లాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ వెంకటరెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంసుందర్, జిల్లా ఎస్.సి. అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సామాజిక వివక్షతలకు ఎదురెద్ది నిలిచిన ధీరుడు



మహాత్మ జ్యోతిరావు పూలే

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి

కొండమడుగు నర్సింహా

అక్షరాలను ఆయుధంగా చేసుకొని సమాజంలోని అణగారిన వర్గాల జీవితాల్లో అఖండ అక్షర జ్యోతులు వెలిగించి చైతన్యపరిచిన మహనీయుడు సామాజిక వివక్షతలకు ఎదురొడ్డి నిలిచిన ధీరుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ తెలియజేశారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆయా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి కాలంలోనే మహిళల విద్యకు ప్రాధాన్యత ఇచ్చి సావిత్రిబాయి పూలేని వివాహమాడి వారికి చదువు నేర్పి దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది మహిళలకు పేదలకు సామాజిక తరగతులకు విద్య నేర్పిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. మహిళలకు చదువుకునే హక్కు, ఓటు హక్కు, సమానత్వం కోసం పోరాడిన మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు. నేడు బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా నేటికీ కొనసాగుతున్న కులవ్యక్ష వ్యతిరేకంగా మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో పోరాటాల కొనసాగిద్దామని నర్సింహ, కృష్ణ పిలుపునిచ్చారు.

ఆలేరు రూరల్ : సామాజిక వివక్షతలకు ఎదురొడ్డి నిలిచిన ధీరుడు అక్షరాలను ఆయుధంగా చేసుకుని సమాజంలోని అణగారిన వర్గాల జీవితాల్లో అఖండ అక్షర జ్యోతులు వెలిగించి చైతన్యపరిచిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ ,కాంటెస్ట్ ఎమ్మెల్యే కల్లూరి రామచంద్రారెడ్డి అన్నారు .మంగళవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో సోమేశ్వర ఆలయానికి వెళ్లే దారిలో మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణకు హాజరై ఈ సందర్భంగా సభాధ్యక్షులు నాగరాజు తుంగ కుమార్ ఆధ్వర్యంలో



ముందుగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఆవిష్కరించారు .మాట్లాడుతూ పూలే అంబేద్కర్ గురువు అని చాటి చెప్పడం నిజమన్నారు .పూలే భార్యను చిన్న వయసులో పెళ్లి చేసుకుని ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన ఘనత పూలేకే దక్కిందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ..ఈ కార్యక్రమంలో అడిషనల్ ఏ ఎస్పీ యాదయ్య, ఎంపీపీ గంధ మల్ల అశోక్ ,ఏడి రాంప్రసాద్ ,గ్రామ సర్పంచ్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బక్క రాంప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ ,మాజీ ఎంపిటిసి అంజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు ,మాజీ సర్పంచులు ఐలయ్య ,సోమయ్య జై భీమ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్ : మండల కేంద్రంలో మంగళవారం ఆ మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యురాలు సునీత మహేందర్ రెడ్డి, సుధా గాని ఫౌండేషన్ చైర్మన్ సుధా గాని హరి శంకర్ గౌడ్, మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షుడు ఎలుగల స్వామి, టీఎంకే జేయు జిల్లా కన్వీనర్ యేలగల కుమారస్వామి పటేల్,ప్రధాన కార్యదర్శి యేలుగాల అంజయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ , టీఎస్ ఎమ్మార్పీఎస్ మల్లేష్ వైయస్సార్ తెలంగాణ, గ్యార నరేష్ , బీఎస్పీ మొరిగాడి శ్రీశైలం, సంఘీ నవీన్ , బిజెపి పట్టణ అధ్యక్షులు బడుగు జాంగిర్, చి రిగ శ్రీనివాస్, బహుదూర్ పేటలో వార్డు కౌన్సిలర్ రాయపురం నరసింహులు, కుండే సంపత్, కూల వెంకటేష్,చిత్రపటానికి, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం, ఆడెపు బాలస్వామి, సంతోష్,చిరిగె శ్రీనివాస్, పో రెడ్డి ప్రసాద్, మైదాం భాస్కర్,కందుల యాదగిరి, చిరుగా రాంనర్సయ్య, పత్తి రాములు, తోట వెంకటయ్య, లక్కాకుల మహేష్, పగడాల శ్రీనివాస్,ఎల్లయ్య,పూల శివ, పులిపలుపుల మహేశ్ గౌడ్, రాజు, అయిలి సందీప్ గౌడ్ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ,వివిధ ప్రజా సంఘాల నాయకులు సిర్పంగి స్వామి, దుబ్బ దానయ్య, రాపోల్ పవన్ కుమార్, పెరమండ్ల యాదగిరి, మామిళ్ల రత్నయ్య, శీలం స్వామి,గంగారం రమేష్,ఎల్లంకి మహేష్, సలిగంజి బిక్షపతి, ఎర్ర మహేష్, పల్లేర్ల రామచంద్ర, సుద్దాల సాయికుమార్, శ్రీకాంత్, కందుల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ భూమి స్వాహా

- కలెక్టర్‌కు కొందరి సభ్యుల ఫిర్యాదు
- బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ విచారణ
- కొనుగోలుదారునిపై కేసు నమోదు

నవతెలంగాణ -ఆలేరురూరల్



సొసైటీ భూమి స్వాహా చేసిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో జరిగింది 2003 2004 సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ హయాంలో సీఎం చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో కోటివరాల స్కీం పేరుతో గొర్ల కాపరుల సొసైటీ శ్రీ మల్లికార్జున షిప్ బి డింగ్ కోఆపరేటివ్ సొసైటీకి కొల్లూరు రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 980 981లో ఐదు ఎకరాల భూమిని కేటాయించారు. ఈ మధ్యకాలంలో భూముల రేట్లు అమాంతంగా పెరగడంతో ఆ కమిటీకి చెందిన సభ్యులు ఆ భూమిని ఆలేరు పట్టణానికి చెందిన ఓ రియాల్టర్ వ్యాపారికి విక్రయించారు. సొసైటీలో మొత్తం 88 మంది సభ్యులు ఉండగా 84 మంది సభ్యులు ఈ భూమిని విక్రయించేందుకు ఒప్పుకున్నారు. మిగిలిన నలుగురు ఒప్పుకోకపోగా సొసైటీకి సంబంధించిన భూమిని అమ్మడానికి వీలు లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

ఎకరానికి రూ.40 లక్షలు

ఎకరానికి రూ.40 లక్షల చొప్పున ఐదు ఎకరాలకు రెండు కోట్లు ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నారు అనంతరం సొసైటీ సభ్యులను ఒప్పించడానికి ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చొప్పున ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. సొసైటీలో 84 మంది మెంబర్లకు ముందుగానే రూ.42 లక్షలు చెల్లించినట్లు సమాచారం మార్చి 27న శ్రీ మల్లికార్జున షిప్ బీడీ గ్ కోపరేటివ్ సొసైటీ పేరుతో ఉన్న ఐదు ఎకరాల భూమి ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో ఒక రియల్ టార్‌కు రిజిస్ట్రేషన్ చేస్తే అందుకు సంబంధించిన పాసు బుక్కు కూడా వచ్చినట్లు సమాచారం.

కలెక్టర్‌కు ఫిర్యాదు

సొసైటీ మెంబర్ల మధ్య ఒప్పందం కుదరక ఇద్దరు సభ్యులు మార్చి మొదటి వారంలో కలెక్టర్ పమేలా సత్పతికి ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేశారు. దీంతో ఆమె వెంటనే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌ను ఆదేశించారు. కొల్లూరు గ్రామంలో సొసైటీ మెంబర్లను ఆలేరు రెవెన్యూ స్టాఫ్‌ను కలిసి విచారణ చేపట్టిన అధికారి నివేదికను కలెక్టర్‌కు అందజేశారు ఈ క్రమంలో సొసైటీ భూమి విక్రంపై భువనగిరి ఆర్డీవో భూపాల్ రెడ్డి ఎంక్వయిరీ చేశారు.

ఫిర్యాదు చేసిన వ్యక్తులపై కుల బహిష్కరణ.

ఫిర్యాదు చేసిన సభ్యులను మిగిలిన సొసైటీ సభ్యులు తమపై ఫిర్యాదు చేస్తావా అంటూ బెదిరిస్తూ కుల బహిష్కరణ చేశారు. వారిని ఎలాంటి శుభకార్యాలకు పిలవకపోవడం, వారితో ఎవరు కూడా మాట్లాడకపోవడం వారిని భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది .దీనిపై విచారణ చేపట్టిన అధికారులు ఐదు ఎకరాల భూమిని సొసైటీ కి ఉంటుందని తెలిపారు.

వ్యవసాయ భూముల దగ్గరికి రానివ్వడం లేదు



గాజుల యాదగిరి బాధితుడు

వ్యవసాయం చేయాలంటే గ్రామంలో కూలీలు అవసరం అందుకు 5 ఎకరాల భూమి అమ్మకూడదని ఆరోపణ చేయడంతో గ్రామంలో ఉండే కూలీలను కూడా వ్యవసాయ బాయి దగ్గరికి రానివ్వడంలేదు. గ్రామంలో ఎవరు కూడా మాట్లాడొద్దు అని ముక్కుసూటిగా చెప్పారు. శుభకార్యాలకు రానివ్వకపోవడం బాధాకరంగా ఉంది.

కులం లోకి రానివ్వడం లేదు



గాజుల మల్లయ్య బాధితుడు

5 ఎకరాల భూమి కాజేస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో కులంలో శుభకార్యాలకు రానివ్వడం లేదు. ఎవరితో మాట్లాడొద్దని గ్రామంలో చెప్పడం బాధాకరంగా ఉంది.

ఐదు ఎకరాల భూమి కొనుగోలు చేసిన వారిపై కేసు నమోదు

ఎస్ఐ ఇద్రిస్ అలీ

5ఎకరాల భూమి కొనుగోలు చేసిన రియల్ వ్యాపారి అతనికి సహకరించిన వారిపై విచారణ చేపట్టి బీసీ కార్పొరేషన్ అధికారుల ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 80/2017 కింద కేసు నమోదు చేశామని ఆలేరు ఎస్ఐ ఇద్రిస్ అలీ. తెలిపారు.

సంక్షేమ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి



నవతెలంగాణ -ఆలేరు టౌన్

సంక్షేమ పథకాలతో రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు పురపాలక సంఘం లోని ఆరో వార్డు బహదూర్ పేటలో 96 లక్షల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివి అని , ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను రాష్ట్రంలో ప్రతి ఇంటికి చేరుతున్నాయి అని చెప్పారు. బహదూర్ పేట లో ప్రధాన సమస్యలను పరిష్కరించడం కోసం దొంతుల లక్ష్మణ్ ఇంటి నుండి శ్మశాన వాటిక వరకు , స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణమును. నిర్మాణ పనులకు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి శరవేగంగా సాగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం , వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, పట్టణ సెక్రటరీ జెనరల్ కుండే సంపత్, ఆర్ ఎస్ ఎస్ అధ్యక్షులు కుళ్ల వెంకటేష్, జంపాల దశరథ, ,వార్డు అధ్యక్షులు వస్పరి బాలయ్య, యూత్ అధ్యక్షులు పల్లె మహేష్, దొంతుల ఎల్లేష్, రాయపురం శేఖర్, జెట్టా బాలనర్సయ్య, వట్టిపల్లి లక్ష్మణ్, వస్పరి శివ కుమార్, కిట్టు, సుధాకర్, గజరాజు సంపత్, దాసి సంతోష్, మొరిగాడి వెంకటేష్, పత్తి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి



● జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

నవతెలంగాణ -భువనగిరి రూరల్

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీచైర్మెన్ సందీప్ రెడ్డి అన్నారు. మంగళవారం జెడ్పీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులను భువనగిరి మండలం వీరవల్లి గ్రామస్తులు ఎస్.శంకరయ్య 55,500, బసవపురం గ్రామస్తులు ఎస్ లక్ష్మి 12,000, ఆత్మకూర్ మండలం కప్పరాయిపల్లి గ్రామస్తులు డి సుశీల గారి 36,000 లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ సింగల్ విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, గూడూరు సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి , నారాల వెంకటస్వామి యాదవ్, బచ్చు వెంకటేష్, కృష్ణా రెడ్డి, పాండు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

భువనగిరి రూరల్:జిల్లాలోని గ్రామీణ ప్రాంతంలో ఒకటి నుంచి 31వ తేదీ వరకు 12 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలబాలికలకు వివిధ క్రీడలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ధనుంజనేయలు మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ సహకారంతో జిల్లా కలెక్టర్ ఆదేశా అనుసారం ఈ క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సీనియర్ క్రీడాకారులు, జాతీయ స్థాయి క్రీడాకారులైతే తమ ధ్రువపత్రాల కాపీలను దరఖాస్తు వెంట జాతపరచాలని ఏదైనా ఒక క్రీడకు మాత్రమే శిక్షణ ఇచ్చుటకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. శిక్షణ శిబిరం నిర్వహించిన వారికి ఈ నెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు వ్యక్తిగతంగా గాని పోస్ట్ ద్వారా గాని సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కార్యాలయం రాయగిరిలో 8309992451 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

మహిళా సంఘ సభ్యులకు అవగాహన

భువనగిరి రూరల్:జిల్లాలోని మహిళా సంఘాలలోని సభ్యులకు ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీం పథకం లబ్దిదారులను ఎంపిక చేసి వారు చేపట్టవలసిన కార్యక్రమాలపై మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో శిక్షణ ఇస్తూ, వారికి అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి హాజరై మాట్లాడారు. లాభదాయక మైన యూనిట్లను నెలకొల్పి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డిఓ ఎం ఉపేందర్ రెడ్డి, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ అధికారులు బిజినెస్ హెడ్ సుమంత్, జోనల్ హెడ్ రాంపాల్, రీజినల్ హెడ్ మంజునాథ్, ఎల్ డి ఎం రామకృష్ణ, డి పి ఎం నాగరాజు, ఏపిఎం సునీల్ రెడ్డిపాల్గొన్నారు.

టిఎల్‌ఎం కిట్స్ ఉపకరణాలకు దరఖాస్తులు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మహిళా ,శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 202-23 ఆర్థిక సంవత్సరానికి గాని టీఎల్ ఎం కిట్స్ ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆ శాఖ అధికారి కృష్ణవేణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఇంటర్మీడియట్ ఆపై ఉన్నత చదువులు చదువుకున్న అర్హులైన దివ్యాంగ విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏప్రిల్ 11వ తేదీ నుంచి 25వ తేదీ లోపు సంబంధిత ధ్రువ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని న్నారు. దరఖాస్తులను జిల్లా ఎంపిక కమిటీ పరిశీలించి, అర్హత గల వారికి జాబితాను రూపొందించి, నియమ నిబంధన ప్రకారం ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.పూర్తి వివరాల కోసం జిల్లా సంక్షేమ శాఖ , దివ్యాంగుల అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.



నూతన రేషన్ దుకాణం ప్రారంభం

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

మండల పరిధిలోని సిరివేణికుంట గ్రామంలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి సహకారంతో మంజూరైన రేషన్ సబ్ సెంటర్ ను భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, స్థానిక సర్పంచ్ వడాల అనిత వెంకటేష్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మహాత్మా జ్యోతిభాపూలే197వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో బొల్లేపల్లి ఎంపీటీసీ గడ్డమీది చంద్రకళ వీరాస్వామి, వార్డు సభ్యులు ఆకుల కిషన్, నాగు లక్ష్మిబాయి, బొర్ర మమత,కోఆప్షన్ సభ్యులు బొర్ర పద్మయ్య, సిద్దగోని ధనమ్మ, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ ,డీలర్ శంకర్ , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



సుశృతగ్రామీణ వైద్య సంఘం వార్షికోత్సవం

భువనగిరి:సుశృతగ్రామీణ వైద్యులు యాదాద్రి భువనగిరి జిల్లా ఆరవ వార్షికోత్సవం మంగళవారం రావి భద్ర రెడ్డి గార్డెన్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత , భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిఆయిల్ పేట్ చైర్మన్ రామకృష్ణారెడ్డి ,మున్సిపల్ చైర్మెన్ ఎర్రబోయిన ఆంజనేయులు మాజీజెడ్పిటిసి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శంకర్ నరసింహ సుధాకర్ కృష్ణ నారాయణ విశ్వనాథం మురళి నర్సింగరావు సంధ్య, వెంకన్న, వెంకటేశ్వర్ల గౌడ్, రాష్ట్రంలో ఉండి వివిధ జిల్లాలకు వెళ్లి నేతి నాగేశ్వరరావు, హరిబాబు పంగ మల్లేశం రాజమౌళి రాజలింగం పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ పథకంలో నగదు బదిలీ చేయాలి

- జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ

నవతెలంగాణ -భువనగిరి రూరల్

గొర్రెల పంపిణీ పథకంలో నగదు బదిలీ చేయాలని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని కోరారు. మంగళవారం గొర్రెల మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వరంలో ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమల ఆర్థికాభివృద్ధి కోసం గొర్రెల పంపిణీ పథకం 2017లో ప్రవేశ పెట్టిందన్నారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు మన జిల్లాలో 18354 మంది గొల్ల,కురుమలకు 385434 గొర్రెలు పంపిణీ చేశారు. జిల్లాలో రెండవ విడతలో భాగంగా 15392 మంది లబ్దిదారులకు 323232 గొర్రెలు రావల్సి ఉందనీ, జిల్లాలో మిగిలిన లబ్దిదారులకు నగదు బదిలీ ప్రవేశపెట్టాలని, మొదటి విడతలో వలె దళారుల ప్రమేయం లేకుండా అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, నచ్చిన గొర్రెలు ఇష్టమొచ్చిన చోట కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం,మద్దెపురం బాలనర్సయ్య, జిల్లా కమిటీ సభ్యులు ర్యాకల శ్రీనివాస్,తెల్జీరి మల్లేశ్,దేవునూరి బాలయ్య మన్నెబోయిన రాజలింగం పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మెన్‌ను పరామర్శించిన వాటర్ మెన్స్

నవతెలంగాణ-ఆలేరు టౌన్



ఆలేరు పుర పాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య ను పురపాలక సంఘం చెందిన వాటర్ మెన్స్ మంగళవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. తొందరగా ఆరోగ్య పరిస్థితి మెరుగుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంధమాల విజయ్ , గంగాధర మహేందర్, నరసింహులు వాటర్ మెన్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ -ఆలేరు రూరల్

మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో బి ఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ పి క్క శ్రీనివాస్ చేతుల మీదుగా గ్రామానికి చెందిన గోశెట్టి రాజు 18500 రూపాయల సీఎం రిలీఫ్ చెక్కును మంగళవారం అందజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వెంటిక మధు, ప్రధాన కార్యదర్శి ఐలయ్య ,నాయకులు గణేష్, బిక్షపతి, జాంగిర్ ,రమేష్ ,శ్రీకాంత్ ,శ్రీశైలం ,ఆంజనేయులు, మల్లేష్ ,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు..

108 వాహనం తనిఖీ

నవతెలంగాణ- రామన్నపేట

మండల కేంద్రంలో 108 వాహనాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా ఈఎంఈ శ్రీనివాస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్ లోనీ వైద్య పరికరాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు ఎటువంటి అత్యవసర పరిస్థితులలోనైనా అత్యాధునిక వైద్య పరికరాలు కలిగిన అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన మండల ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది ఈఎంటి సైదయ్య, పైలెట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా జ్యోతిరావుఫూలే జయంతి



నవతెలంగాణ-మర్రిగూడ

సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహను భావుల జయంతి ఉత్సవాలలో భాగంగా మంగళవారం మండలకేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా సహాయకార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతిరావుఫూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీ నాయకులు, కార్మికులు ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల అధ్యక్షుడు కొట్టంయాదయ్య, మైల సత్తయ్య, ఊరి పక్క వెంకటయ్య, పెరుమాండ్ల మంజుల, ఒంపు ముత్తమ్మ, ఐతపాక పద్మ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త, నవయుగ వైతాళికుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మర్రిగూడ మండలంలోని పలు ప్రభుత్వ , ప్రైవేట్ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు,వివిధ పార్టీ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావు, వివిధ ప్రదేశాలలో పలువురు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ బషీర్, సూపరెంటెంట్ సయ్యద్ యాకూబ్, పలు గ్రామాల సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

పెద్దవూర: పరమపూజ్యులు ప్రపంచ విశ్వ విజ్ఞాన వేత్త మహాత్మా జ్యోతిరావు పూలే 190 వ జయంతి ఉత్సవ వేడుకలు మండల కేంద్రంలో జాతీయ విగ్రహాల నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు పూలే విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విగ్రహాల నిర్మాణకమిటీ మండల అధ్యక్షులు పులిమాల కృష్ణారావు, స్థానిక సర్పంచ్ నడ్డి లింగయ్య, బొంగరాల వెంకటేశ్వర్లు, ఆడెపు నాగార్జున, బోనిగే విద్యాసాగర్, కోక దేవదాస్, బీసీ నాయకులు తగరం శీను, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావుఫూలే జయంతి వేడుకలను సీపీఐ(ఎం), సీఐటీయూల ఆధ్వర్యంలో దామరచర్లలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వినోద్, సీనియర్ నాయకులు పాపానాయక్, సీఐటీయూ కార్యదర్శి దయానంద్, అధ్యక్షుడు సుబాని, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సైదులు ,కాసులు ,శివ ,దుర్గయ్య ,శాంతమ్మ , తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : భారతీయ సామాజిక తత్వవేత్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన సామాజిక సంస్కర్త, స్ఫూర్తి ప్రదాత, మహాత్మ జ్యోతిబా పూలే అని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కొనియాడారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకుని పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, ఏ ఈ రాజు, బొడ్డుపల్లి కృష్ణ ,శ్రీశైలం గౌడ్ ,సయ్యద్, తదితరులు పాల్గొన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎన్వీటి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, కృష్ణకిషోర్, రాపోలు నిరంజన్, భాస్కర్‌రెడ్డి, తాళ్ల సురేష్, భాస్కర్, వంగూరి వెంకటేశ్వర్లు, గిరి యాదవ్, సలీం ,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం సేవా సదనములో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు తాడిశెట్టి నర్సింహ, అంకం చంద్రమౌళి ,లింగయ్య, ఐజాక్, మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, పాండవయ్యా , తదితరులు పాల్గొన్నారు. గిరిజన గురుకుల సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో జ్యోతిరావు పూలే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టరు ఏ.శ్యామల, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

అదేవిధంగా గొప్ప సామాజిక విప్లవకరుడు జ్యోతిరావుఫూలే అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య అన్నారు. అంటరానితనానికి వ్యతిరేకంగా బాలికల చదువుల కోసం తన జీవితాంతం విస్తృతంగా పనిచేసిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిజిలి లింగయ్య, మైనం నరసింహ, పి. జ్యోతి, తులసి, వెంకటేష్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు. ప్రజాసంఘా ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి బాపూలే జయంతి వేడుకలు మంగళవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహ, దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, మాట్లాడుతూ ఆశాజ్యోతి ఆశయాలను ప్రతి ఒక్కరు తెలుసుకునే విధంగా ప్రచారం చేయాలని వారు సూచించారు. ఆయన ఆశయాలు నెరవేర్చాలని ఆయన బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, సమత సైనిక జిల్లా నాయకులు కంబాలపల్లి వెంకటయ్య, ఎంఎస్‌పి డివిజన్ ఇన్‌చార్జి సఫా అవార్డు రవీందర్‌నాయక్, ఎమ్మార్పీఎస్ పండ్ల గోపి, కొండపల్లి రమేష్ ,కె. వెంకటయ్య, నేతల అంజయ్య, శ్రీరామదాసు వెంకటాచారి ,ఎరుకల రాజేశ్వరి ,తదితరులు పాల్గొన్నారు, ఆలిండియా సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో పూలే 196 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న, జిల్లా సలహాదారులు ఏ కుల రాజారావు, ఏ కుల సురేష్, వెంకటయ్య, చిట్యాల గోపాల్, ఏకుల అంబేద్కర్, అందుగుల లక్ష్మీనారాయణ, అనిల్ కుమార్, గోవర్ధన్, శోభన్, తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిబాఫూలే అని ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పూలే విగ్రహానికి ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, ఎంపీపీ నూకల సరళ హన్మంత్‌రెడ్డి, ఎంపీపీ బాలాజీ నాయక్, డీసీఎంఎస్ జిల్లా వైస్‌చైర్మెన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు కుందూరు వీరకోటిరెడ్డి, అడవిదేవులపల్లి జెడ్పీటీసీ కొర్రా సేవ్యానాయక్, కోఆప్షన్ సభ్యులుమోసిన్‌అలీ, మిర్యాలగూడ మండలఅధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు బాసానిగిరి, పాక్స్ చైర్మెన్ వెలిశెట్టి రామకృష్ణ, జెర్రిపోతుల రాములుగౌడ్, పాదూరి సంజీవ్‌రెడ్డి, సర్పంచులు భిక్షంగౌడ్, బారెడ్డి అశోక్ రెడ్డి, శంకర్ నాయక్, ప్రకాష్ నాయక్, భీమానాయక్, బాల సత్యనారాయణ, చెరుకుపల్లి సుమన్, చిమట యాదగిరి, మొండికత్తి లింగయ్య, చిన్న నాయక్, కొత్తా ఆంజనేయులు, అహ్మద్, ఫయాజ్, గాదగోని మహేష్, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి షోయబ్, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జ్యోతిరావుఫూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహానికి పూలమాలలు లేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, తమ్ముడబోయిన అర్జున్, నాయకులు పొదిలశ్రీనివాస్, తలకొప్పుల సైదులు, రవినాయక్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : మండలకేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు, వివిధ సంఘాల నాయకులు వీవోఏల మండల అధ్యక్షురాలు ఎస్‌కె.సైదాబేగం, కోరే అలివేలు, నాంపల్లి రోజారాణి, ఆశా వర్కర్స్ యూనియన్ మండలనాయకురాలు ఏదుళ్ల సునీత, బుషిపాక నీలిమ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు గాదెపాక మరియమ్మ, ఏదుళ్ల రాములమ్మ, పార్వతమ్మ, సులోచన, ఈరమ్మ, ఎస్‌కె.జాని, వట్టికోటి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: అణగారిన జీవితాలకు ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావుఫూలే అని నాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరావు అన్నారు. ఫూలే జయంతి వేడుకల సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలే చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.

చింతపల్లి: మండలంలోని వింజమూర్, కుర్మేడు, గొల్లపల్లి తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయంలో పూలే జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ నాయకులు పోలే యాదయ్య ఆరెకంటి జంగయ్య ఆరెకంటి శ్రీను బ్రహ్మచారి నిమ్మ శంకరయ్య నిమ్మ చంద్రయ్య ఇరిగి నాగార్జున ఇరిగి శేఖర్ ఏర్పుల శ్రీను ఏర్పుల జంగయ్య పోలే చిన్న ఆరెకంటి మురళి మైబు చాంద్ పాషా వెంకులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, సమతా సైనిక జిల్లా నాయకులు కంబాలపల్లి వెంకటయ్య ఎంఎస్‌పీ డివిజన్ ఇన్చార్జ్ సపావట్ రవీందర్ నాయక్, ఖుద్బిన్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పండ్ల గోపి, ఎమ్మార్పీఎస్ డివిజన్ ఇన్‌చార్జి కొండ్రపల్లి రమేష్, వెంకటయ్య, బీహెచ్‌పీఎస్ నాయకులు గుద్దేటి సైదులు, నేతల అంజయ్య, శ్రీరామదాసు వెంకటాచారి, ఎరుకల రాజేశ్వరిపాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి: చదువుతోనే సమ సమాజ స్థాపన, చైతన్యం సాధ్యమని నమ్మిన గొప్ప విద్యావేత్త, అణగారిన వర్గాల అభ్యున్నతికై అహర్నిశలు కృషి చేసిన సంఘసంస్కర్త, స్త్రీవాది మహాత్మా జ్యోతి రావు పూలే అని, యువత ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయాలని ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వల్లపరెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలలో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని పలు గ్రామాలలో సర్పంచుల, వివిధ ప్రజా సంఘాల, కుల సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి.మోహన్ రెడ్డి, తహసీల్దార్ సీహెచ్.లాల్ బహదూర్, కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ బీసీభవన్‌లో బీసీ సంక్షేమ సంఘం నందికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు మంజల రామదాసు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు యాదవ్, బీసీ యువజన సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు వెంకట్ , పాముగుండ్ల లాలూ గౌడ్ , జంగయ్య , అన్నెబోయిన కొండల్ ముదిరాజ్ , సాంబశివరావు , క్రిష్ణ , సైదులు గౌడ్ , నరేందర్ , నల్లగంతుల యాదగిరి , అనిల్ గౌడ్ , బైరు మధు , అబ్దుల్ , రామారావు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-డిండి

విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ సమస్యలు పరిష్కరించాలని మండలంలోని వీఓఏలు మంగళవారం ఏపీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం గౌరవాధ్యక్షులు నారాయణసింగ్, బయ్యా వెంకటయ్య మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వీఓఏల సమస్యలు పరిష్కరించాలని చాలాసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన ప్రభుత్వ నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. వారిపై రోజురోజుకు ఆన్లైన్ పనిభారం మోపుతున్నారే తప్ప అందుకు తగిన పారితోషికం ఇవ్వడం లేదన్నారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె చేస్తామని వారన్నారు. తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నెలకు కనీసవేతనం రూ.26 వేలివ్వాలని కోరారు. రూ.10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా నారాయణసింగ్, భయ్యా వెంకటయ్య, అధ్యక్షులుగా గుండ్లపల్లి మల్లేష్, ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, కార్యదర్శి పోలం మణెమ్మ, సహాయ కార్యదర్శి దాసోజు నిర్మల, కోశాధికారి పుష్పలత, సలహాదారులు పి.వెంకటయ్య, కె.శ్రీను, పి.జ్యోతి, బి.రాణి, ఎన్.పార్వతమ్మ, సీహెచ్ సరిత, పి.లక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

● ఆర్డీఓ జయచంద్రారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ఇన్‌చార్జి ఆర్డీఓ జయచంద్రారెడ్డి కోరారు. మాలాన స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో అధికారులు ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షల్లో ఉంటున్న ముస్లిం సోదరులు పండుగను ఘనంగా జరుపుకోవాలని అన్నారు సోదర భావంతో మెలగాలని కోరారు పండుగ సందర్భంగా ప్రభుత్వ ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందును వీళ్ళ 17 లేదా 18 తేదీల్లో నిర్వహిస్తామని చెప్పారు. ప్రభుత్వం అందించే తోఫాలను మజీద్ కమిటీలకు అందజేస్తామని అర్హులైన పేదలందరూ తోఫాలను తీసుకోవాలని సూచించారు. ఉపవాస దీక్షల సందర్భంగా ఉదయం సాహెర్, సాయంత్రం ఇఫ్తార్ సమయాల్లో విద్యుత్తు మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు పండుగ రోజున ఈద్గాల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, కమిషనర్ రవీంద్రసాగం, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కృష్ణారెడ్డిని పరామర్శించిన వేముల వీరేశం

నవతెలంగాణ -చిట్యాల టౌన్

రైతు సమన్వయ సమితి పట్టణ కోఆర్డినేటర్ కోతి కృష్ణారెడ్డి సతీమణి కోతి లక్ష్మి గుండెపోటుతో మరణించారు. ఆమె చిత్రపటానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు, ఉద్దీపన చైర్మెన్ వేముల వీరేశం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు కాటం వెంకటేశం మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అద్దెల లింగారెడ్డి ,బట్టు ఐలేష్, మహిపాల్ రెడ్డి ,నీలకంఠ నరేష్ ,శిరబోని యాదయ్య ,కొండకింది వెంకటరెడ్డి ,చల్ల రాజు, కోసమా అశోక్, చల్ల మచ్చ గిరి, ఉయ్యాల రమేష్ ,అమ్మరాజు సుదర్శన్ పాల్గొన్నారు.

మహిళాలు ఆరోగ్య కేంద్రానికి వచ్చేలా వైద్యులు పనిచేయాలి - కలెక్టర్

నవతెలంగాణ -బీబీనగర్



ఆరోగ్య మహిళా కేంద్రాలకు పరీక్షల నిమిత్తం మహిళలు అధిక సంఖ్యలో వచ్చేలా క్షేత్రస్థాయిలో సిబ్బంది పని చేయాలని జిల్లా కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు, మంగళవారం నాడు బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆరోగ్య మహిళా కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పరీక్షల వివరాలను పరిశీలించారు, మంగళవారం నాడు 84 మంది మహిళలు పరీక్షలు నిర్వహించుకున్నారని గత ఆరు వారాల నుండి 427 మంది మహిళలు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యాదగిరి వివరించారు, ప్రతి మంగళవారం వందమంది పైగా మహిళలు ఆరోగ్యం కేంద్రానికి వచ్చేలా చూడాలని అందుకోసం క్షేత్రస్థాయిలో సూపర్వైజర్లు, ఆశాలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది, ద్వారా మహిళలకు తెలిసేలా పనిచేయలని అన్నారు, కార్యక్రమంలో న్యూస్ డాక్టర్ ఇందిరా, డాక్టర్ వేణు, మాధవి, తదితరులు ఉన్నారు.

ఆడపిల్లలను రక్షిద్దాం..చదివినిద్దాం

నవతెలంగాణ-పెద్దవూర

ఆడపిల్లలను రక్షిద్దాం- చదివినిద్దాం అనే నినాదంతో ముందుకెళ్లాలని ఐసీడీఎస్ సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు.మంగళవారం మండలపరిధిలోని హిల్కాలనీ ఆదర్శబలికొన్నత పాఠశాలలో బేటిబచావో భేటీ పడావో కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు.విద్యార్థినులకు అవగాహన కల్పించారు.హక్కుల ఆరోగ్యం,సామాజిక ఎదుగుదల వైపు నడిపించి బాలికను అన్ని రంగాల్లో నడిపించాలన్నారు. హుందాగా జీవించడానికి, తన హక్కుల గురించి తెలుసుకోవడానికి, బాలికను రక్షించి, చదివించడం తల్లిదండ్రులు తమ కర్తవ్యంగా ఎంచుకోవాలని తెలిపారు.అమ్మాయిలకు మెరుగైన అవకాశాలతో కల్పిస్తే తమ సత్తా చాటుకుంతున్నారనిఅన్నారు.భ్రూణ హత్యలు, పౌష్టికాహార లోపాలు, అనారోగ్యం, అవిద్య బాల్య వివాహాలు, అక్రమ రవాణా వంటి సమస్యలపై చిత్తుశుద్ధితో పనిచేయాలన్నారు.అబ్బాయిలతో పోలిస్తే ఏడాదిలోపు అమ్మాయిల మరణాలు అత్యధికంగా ఉంటున్నాయని ఆడపిల్ల గుండెల మీద కుంపటి అనే భావన సమాజంలో తీవ్రంగా ఉందని కడుపులో ఉన్నది ఆడశిశువని తెలియగానే గర్భం తీయించుకుంటున్న తల్లిదండ్రులు ఇప్పటికీ ఉన్నారని,అలా చేయడం నేరమన్నారు.బాల్యవివాహాలు బ్రూణ హత్యలు,శిశువిక్రయాలు చెట్టరీత్యా నేరమని వాటిని ప్రోత్సహించిన వారు శిక్షార్హులని తెలిపారు.అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గౌసియాభేగం, ఉపాధ్యాయులు రవికుమార్, రవీంద్రకుమార్,శంకరయ్య,నాగపద్మ ,రమణ, స్పందన,కొటేశ్వరీ,ఉమ,శారదా, రాజేశ్వరి వున్నారు.

ముగిసిన పదో తరగతి పరీక్షలు

- మ్యాథ్స్ సోషల్ పేపర్ టఫ్
- ప్రశాంతంగా సాగిన పరీక్షలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 3న ప్రారంభమైన పదో తరగతి వార్షిక పరీక్షలు మంగళవారం ముగిశాయి.గతంలో పదవ తరగతిలో 11 పేపర్లు ఉండగా గతేడాది మాదిరిగా ఈ ఏడాది కూడా 6 పేపర్లకు కుదించారు.ప్రతి సంవత్సరం ప్రశాంతంగా జరిగే ఈ పరీక్షలు ఈ సంవత్సరం పేపర్ లీకేజీ చేయడం వల్ల పరిశ్రమలు మరింత కట్టుదట్టంగా నిర్వహించారు.ప్రధానంగా మ్యాథ్స్, సోషల్ సబ్జెక్టు పేపర్లు చాలా కఠినంగా టఫ్గా వచ్చాయి. ఇంటర్మీడియట్ స్థాయిలో పేపర్లు రావడంతో చురుకైన తెలివైన విద్యార్థులు సైతం జవాబు రాయడంలో చాలా ఇబ్బందులు పడ్డారు.ఈ రెండు సబ్జెక్టుల పేపర్లు సబ్జెక్టు టీచర్లుకు సైతం చెమటలు పుట్టించింది.తొలిరోజు పరీక్షన తెలుగుసైతం కఠినంగా వచ్చిందని కొందరు విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా పేపర్ లీకేజీలు, కట్టుదిట్టమైన ఏర్పాట్లు, కఠినమైన కష్టపత్రాలు నడుమ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 10 తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. పరీక్ష ముగిశాక విద్యార్థులు ఊపిరిపీల్చుకున్నారు.పరీక్ష రాసిన తీరును ఒకరికొకరు చర్చించుకొని మళ్లీ కలుద్దాం అంటూ ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకున్నారు.

భువనగిరి రూరల్ : యాదాద్రి భువనగిరి జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ 2023లో భాగంగా మంగళవారం నిర్వహించిన సాంఘిక శాస్త్రం పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు డిఈఓ కె నారాయణరెడ్డి తెలిపారు. మొత్తం 8987 విద్యార్థులకు గాను 8969 విద్యార్థులు హాజరు కాగా 18 మంది విద్యార్థులు హాజరు కాలేదు. ప్రవేట్, వన్స్ ఫీల్డ్ విద్యార్థులు ఐదుగురికి గాను ఇద్దరు హాజరయ్యారు. భువనగిరిలో రెసిడెన్షియల్ పరిక్షా కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి , డీఈవో నారాయణరెడ్డి 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 23 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. మండల విద్యాధికారులు, తాసిల్దార్లు మండల అభివృద్ధి అధికారులు వారి మండలంలోని పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలిపారు.

రాజాపేట : రాజపేట మండలంలో ఎస్ఎస్సి పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి మంగళవారం చివరి పరీక్ష సాంఘిక శాస్త్రం అనంతరం రాజపేట మండలంలోని రఘునాథపురం ,రాజపేట బాలుర గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రాల నుండి విద్యార్థులు సంతోషంగా ఆనందం వ్యక్తం చేస్తూ బయటకు వచ్చారు. మూడు పరీక్షా కేంద్రాలలో 435 మంది విద్యార్థులకు గాను 434 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఎంఈఓ జంగిటి కృష్ణ తెలిపారు.

బువ్వ పెట్టించండి కలెక్టర్ గారు...

- వృద్ధురాలి వేడుకలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్



రాజపేట మండలం నేమిల గ్రామానికి చెందిన తిన్యమాల బాలమ్మ ఆమె భర్త రామయ్య చనిపోయాడు. వారికి కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారులు స్థానికంగా ఉండకపోవడం, ఆమెను పట్టించుకోవడం లేదు. ఆమె పొట్టకూటి కోసం తమ బిడ్డల వద్ద ఉంటుంది. తనకు బువ్వ పెట్టించాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు ఇవ్వడానికి వచ్చింది. ఆమెకు నడుములు పనిచేయడం లేదు. అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.

రైతుబంధు రావడం లేదు...

ఆమె భర్త పేరు మీద ఉన్న ఎకరం భూమి ఆమె పేరు మీదికి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నూతన పాసు పుస్తకాలను ప్రవేశపెట్టగా , ఆ పుస్తకాలు రాకుండా ఆమె బంధువులు అడ్డుకున్నారు. దీంతో ఆమెకు రైతుబంధు రావడం లేదు. చేసేదేమీ లేక ఆమె తమ బిడ్డల వద్ద ఉంటూ జీవనం వెళ్లదీస్తుంది. తనకు తమ కుమారుని నుంచి అన్నం పెట్టించాలని కోరుతుంది . తన వైద్య ఖర్చులకు సహకారం అందించాలని కోరుతుంది.

ప్రారంభమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలు

- ధాన్యం రాకను బట్టి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు
- కొత్తగా 14 రైస్ మిల్లులకు చోటు
- పర్యవేక్షించనున్న అదనపు కలెక్టర్లు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



యాసంగి 2022 -23 లో పండించిన వరి ధాన్యం కొనుగోలుకు జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంగళవారం నుండి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి తో కలిసి జిల్లాలో నల్గొండ నియోజక వర్గం లోని నల్గొండ పట్టణం ఆర్జాల బావి లో, అదేవిధంగా నల్గొండ మండలం చందన పల్లి లో, చిన్న సూరారం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. రెండు ,మూడు రోజుల్లో ధాన్యం రాకను బట్టి అన్ని నియోజక వర్గాల్లో స్థానిక శాసన సభ్యులతో కలిసి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నారు. .2022 - 23 యాసంగిలో జిల్లాలో 5,56,802 ఎకరాల్లో 13,72,970 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అంచనా వేయగా రైస్ మిల్లర్లు,వ్యాపారులు కొనుగోలు,స్థానిక అవసరాలు పోగా 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని లక్ష్యంగా భావిస్తున్నారు. అందుకనుగుణంగా జిల్లాలో 278 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ధాన్యం రాకను బట్టి అవసరమైతే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.దేశం లో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్టం లో రెండో పంట యాసంగి సీజన్ లో ఉత్పత్తి అయిన ధాన్యం ను తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.2014 -15 సంవత్సరం లో వానాకాలం, యాసంగి సీజన్ లలో 4 లక్షల 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేసి రైతులకు 286 కోట్ల 53 లక్షలు చెల్లించారు. 2020 -21లో వానాకాలం, యాసంగి సీజన్ లలో రైతుల నుండి 10 లక్షల 92 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేసి 2061 కోట్ల 68 లక్షలు రూపాయలు చెల్లించారు. ధాన్యం ఉత్పత్తి 2014 -15 నుండి 2020 -21 వరకు 10 రెట్లు పెరిగింది. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్,జలాశయాల ద్వార సాగు నీరు అందించడం కారణంగా ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ధాన్యం కస్టమ్ మిల్లింగ్ చేసి ప్రతి సీజన్ లో మిల్లర్ లు ఎఫ్.సి. ఐ కి నూరు శాతం డెలివరీ చేశారు.జిల్లాలో యాసంగి 2022 - 23 సీజన్ లో ఐ.కె.పి ద్వారా 138,పి. ఏ.సి.ఎస్.ద్వారా 140 మొత్తం 278 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పా లిన్ లు,ఎలక్ట్రానిక్ కాంటా లు,తేమ కొలిచే యంత్రాలు, ప్యాడీ క్లీనర్ లు,గన్ని బ్యాగ్ లు ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు.కొను గోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బంది లేకుండా త్రాగు నీరు, ఓ.అర్.ఎస్.ప్యాకెట్ లు,ఎండ తీవ్రత లేకుండా షామియానా లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రాలల్లో కొనుగోళ్ల ను పర్యవేక్షించేందుకు కొన్ని కేంద్రాలు సమూహంగా ఐ.కె.పి.కేంద్రాలకు ఏ.పి.యం.లు, పి. ఏ.సి.ఎస్.కేంద్రాలకు సహకార అసిస్టెంట్ రిజిస్ట్రార్ లను ఇంచార్జ్ లుగా నియమించి నట్లు తెలిపారు.ప్రతి కొనుగోలు కేంద్రం లో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలు పరీక్షించేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించారు.

కొనుగోలు ప్రక్రియ లో అన్ని రైస్ మిల్లులను కూడా భాగస్వామ్యం చేసినట్లు, జిల్లాలో గతం లో పాల్గొనని 14 మిల్లులు కూడా కొనుగోళ్ల లో పాల్గొనేలా చర్యలు తీసుకున్నట్లు,జిల్లాలో 123 మిల్లులు కొనుగోలు ప్రక్రియ లో పాల్గొననున్నాయి.రైతులు నాణ్యత ప్రమాణాలు,నిర్ణీత తేమ శాతం 17 శాతం మించకుండా ధాన్యం ఆరబోసి,తూర్పార పట్టి కేంద్రాలకు తీసుకు రావాలని అధికారులు సూచిస్తున్నారు. రైతులకు కొనుగోలు చేసిన వెంటనే ఓ.పి.యం.ఎస్ లో కొనుగోలు వివరాలు నమోదు చేసి వేగవంతం గా రైతుల కు ధాన్యం విక్రయించిన డబ్బులు చెల్లింపు కు చర్యలు తీసుకుంటున్నారు.ప్రతి రోజూ కలెక్టర్,అదనపు కలెక్టర్ లు సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేస్తూ కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా నిర్వహించేలా చర్యలు తీసుకోనున్నారు.

రాజాపేటకు మహిళా డాక్టర్ రావాలి

- మహిళా డాక్టర్ రాకపోతే ఆందోళన చేస్తాం
- మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానం

నవతెలంగాణ -రాజాపేట



రాజపేట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన జనరల్ బాడీ సమావేశం రాజపేట ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ భరత్ విషయంపై ఒకింత చర్చ జరిగింది. రాజపేటకు మంజూరైన మహిళా డాక్టర్ పోస్టు లో వచ్చిన మహిళ డాక్టర్ ను ఇతర ప్రాంతానికి డిప్యూటేషన్ చేయడం ఎంతవరకు న్యాయమని, రాజపేట మండలానికి మహిళా డాక్టర్ అవసరం లేదా అని ప్రశ్నించారు. రాజపేట మండలంలో పలువురు ముఖ్య అధికారులు డిప్యూటేషన్ లో పనిచేయడంతో సరిగ్గా పనులు సాగడం లేదని వైస్ ఎంపీపీ కాయితీ శ్రీనివాస్ రెడ్డి వివరించారు. రాజపేట ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఎక్కువ రాజకీయాలు జరుగుతున్నాయని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం డిప్యూటేషన్ పై పనిచేస్తున్న డాక్టర్ భరత్ పై ఆయన ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే జనరల్ బాడీ సమావేశంలోగా రాజపేటకు మహిళా డాక్టర్ రావాలని ప్రభుత్వాసుపత్రిలో జరుగుతున్న పొరపాట్లు పునరావృతం కావద్దని సమిష్టి కృషితోనే ఆసుపత్రిలో సేవలు అందుతున్నాయని, జిల్లా వైద్యాధికారికి, కలెక్టర్లకు రాజాపేట లో మహిళా డాక్టర్ ఉండడం ఇష్టం లేదా అని రేణిగుంట రాజాపేట గ్రామాల సర్పంచి లు బూరుగు భాగ్యమ్మ, ఆడెపు ఈశ్వరమ్మ లు అన్నారు. జిల్లా మారుమూల మండలమైన రాజాపేట లో మహిళా వైద్యాధికారి సేవలు ఎంతో అవసరమని ఇలాంటి నిర్ణయాలతో మండల ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని వైస్ ఎంపీపీ అన్నారు. ఈ విషయంపై మండల సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అనంతరం జరిగిన వివిధ అంశాలపై మామూలుగా చర్చలు సాగాయి. కొందరు అధికారులు సమావేశానికి రాకపోవడం గతంలో జరిగిన సమస్యల చర్చలపై తీర్మానాలపై చర్చ జరగకపోవడం పట్ల రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, రేణిగుంట ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్ లు అసంతృప్తి వ్యక్తం చేశారు. రాజపేట లో జనరల్ బాడీ ఏర్పాటు ఉద్దేశాలు నెరవేరడం లేదని అన్నారు. ఎంపీపీ గోపగాన్ని బాలమణి యాదగిరి గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ వైస్ ఎంపీపీ కాయిటి శ్రీనివాసరెడ్డి ,ఎంపీటీసీలు సర్పంచ్లు, ఎంఈఓ జంగిటి కృష్ణ ,విద్యుత్తు ఏ ఈ చంద్రశేఖర్, వైద్యాధికారి భరత్, పశువైద్యాధికారి చంద్రారెడ్డి, ఏపిఎం నరసింహ, వ్యవసాయ అధికారిని మాధవి, ఆర్ఐ సలీం ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మాజ్యోతిరావు ఫూలే జయంతి

నవతెలంగాణ-మఠంపల్లి

మండలకేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో మంగళవారం సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జ్యోతిరావుఫూలే 196వ జయంతి నిర్వహించారు.ఈసందర్భంగా ఫూలే చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్, మండలకార్యదర్శి మాలోత్ బాలునాయక్, సీనియర్ నాయకులు ఎస్.జగన్మోహన్‌రెడ్డి, సీఐటీయూ మండలకన్వీనర్ సయాద్ రన్‌మియా, ప్రజాసంఘాల నాయకులు పొదిలసైదులు, కంటుకోటయ్య ఆర్.వినోద్, చల్ల లింగయ్య, కుడిచెట్టి రాము, కూలపూడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జ్యోతిరావుఫూలే 196వ జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్, ఎంపీడీవో వెంకటాచారి, వైస్‌ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్, ఎంపీఓ దయాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు క్రిష్టిపాటి అంజిరెడ్డి, సర్పంచులు భోగాల వీరారెడ్డి, నర్సింహ, బోయబోయిన భిక్షం, పసుపులేటి సైదులు పాల్గొన్నారు.

మునగాల :మండలపరిధిలోని నేలమర్రి,రేపాల గ్రామాల్లో మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు బచ్చలకూర రమణయ్య, రేపాల ఉపసర్పంచ్ గండు జ్యోతిఉపేందర్,గ్రామ రైతు సమన్వయ సమితి కన్వీనర్ పల్లి ఆదిరెడ్డి, ప్రజాసంఘాల నాయకులు చిట్యాల



గరిడేపల్లిలో..

గురవయ్య, చిట్యాల వేణు, మల్సూరు, బచ్చలకూర గురవయ్య, నాగేశ్వరరావు, సీహెచ్.గోపి, జీపీ వర్కర్స్ మండల నాయకులు వెంకన్న, సుందరయ్య, దేవస్థానం మాజీ చైర్మెన్ సారిక రామయ్య, పాల్గొన్నారు.

కోదాడరూరల్ :పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావుఫూలే జయంతినిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వెలిది పద్మావతి, రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు వై.వీరాంజనేయులు, సీపీఐ(ఎం) టౌన్ కమిటీ సభ్యురాలు కుకడపు నలిని,కర్ణకోటి నవీన్, బి.కిషోర్, నరేంద్ర, సంగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

కోదాడ పట్టణం,మండలపరిధిలోని అన్ని గ్రామాలలో ఫూలే జయంతి నిర్వహించారు.పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ ఆధ్వర్యంలో ఫూలే జయంతి వేడుకలు నిర్వహించారు.రంగా థియేటర్ చౌరస్తాలోఎంఎస్ పి, ఎమ్మార్పీఎస్ కోదాడ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏపూరి రాజుమాదిగ, ఎంఈఎఫ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగలు



కోదాడలో...

ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి ఆధ్వర్యంలో ఫూలే జయంతి నిర్వహించారు.టీపీసీసీ కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక రంగాథియేటర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన జ్యోతిరావు ఫూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు.

తుంగతుర్తి : సమాజంలోని కులపరమైన వివక్షతను, అన్యాయాలను, రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహాత్ముడు జ్యోతిరావుఫూలే అని ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్ అన్నారు.నియోజకవర్గకేంద్రంలోని ఫూలే చౌరస్తాలో గ్రంధాలయ చైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఫూలే విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య,మండల



మునగాలలో..

ప్రధానకార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పట్టణఅధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, మండలఉపాధ్యక్షులు బత్తుల జలంధర్, చెరుకు పరమేష్, కటకం సూరయ్య, అక్కినపల్లి రాములు, నాగయ్య,రవికుమార్, గోపగానివెంకన్న, మద్దెలవీరయ్య, సాయికిరణ్, మల్లేష్, వెంకటేశ్, సురేష్, సాయి, దాసు, మల్లికార్జున్, చారి, కిరణ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండలకేంద్రంలోని చౌరస్తాలో పలు కళాశాలల లెక్చరర్ల ఆధ్వర్యంలో జ్యోతిరావుఫూలే జయంతి వేడుకలు నిర్వహించారు.శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నెల్లుట్ల రాజు ఫూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ సామాజిక అసమానతలను దురాచారాలను దూరం చేయాలంటే విద్యే ఏకైక మార్గం అని నమ్మిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావుఫూలే అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు స్వామి, శ్రీనివాస్, సురేందర్, ఉపేందర్, ప్రవీణ్, యాకయ్య, రాజేష్, అశోక్, కర్నాకర్, కిరణ్, శివకుమార్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

మున్సిపల్‌కేంద్రంలోని పలు కార్యాలయాల్లో వ్యవసాయ మార్కెట్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహనీయుడు మహాత్మ జ్యోతిరావుఫూలే జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్ రమణారెడ్డి, తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కందుకూరి సోమన్న, జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెంలింగయ్య, జంబుద్వీప పోరాటసమితి కన్వీనర్ ఫత్తేపురం యాదగిరి,



తిరుమలగిరిలో..

గిలకత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మండలంలోని తాటిపాముల గ్రామంలో ఫూలే జయంతిని ఫూలే విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు బాకీ సజన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఫూలే విగ్రహానికి ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్ర శోభ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కారిపోతుల అంజయ్య, రైతు సమన్వయ కోఆర్డినేటర్ ఐల ఉపేందర్, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పొట్టి ఎల్లయ్య, టిఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు భూపతి కొమురయ్య, వార్డుసభ్యులుపొట్టి సామెలు ,కొల మల్లేష్ ,చెరుకు శ్రీను పొట్టి స్వామి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు పేరాల నరేష్,యశ్వంత్,దండోరా న్యూస్ రిపోర్టర్ బందెల శ్రీకాంత్, బాకీ పవన్, బాకీ అరవింద, పెరుమండ్ల మోహన్,విజయ్,అజయ్,మనీ, చందు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : సమాజంలో స్త్రీ పురుష వివక్ష కొనసాగుతున్న సమయంలో అభ్యుదయ భావాలతో మహిళల అభివృద్ధి జరుగుతూనే సమాజం అభివృద్ధి జరుగుతుందని భావించి మహిళల అభ్యుదయం మహిళల విద్య కోసం పాటుపడిన మహనీయుడు జ్యోతిరావుఫూలే మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన అన్నారు.స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఫూలే జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాయత్రి, భాస్కర్,ఓరుగంటి నాగేశ్వరరావు ,కొమ్ము శ్రీను, శ్రావణ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ రజిత, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్వపల్లి: మండలకేంద్రంలో ఫూలే జయంతి వేడుకలు నిర్వహించారు.ఫూలే చిత్రపటానికి జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.మహాత్మాజ్యోతిరావుఫూలే చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఉపసర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్, దేవాలయ చైర్మెన్ చిల్లంచర్ల విద్యాసాగర్, కడారి నరేష్, రావుల లింగయ్య, రాజలింగం, జిల్లా కిరణ్‌కుమార్, వట్టె పృథ్వీ, వెంకన్న, పులిచెర్ల ప్రభు,బైరబోయినపెద్దులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: పట్టణంలోని అరిబండి భవన్‌లో ఫూలే జయంతి నిర్వహించారు.ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, కొదుమగుండ్ల నగేష్ ఫూలే చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కుంకు తిరుపతయ్య, సీఐటీయూ నాయకులు నీలా రామ్మూర్తి, కొండపల్లి వరలక్ష్మి,పాతూరి శ్రీనివాసరావు, ఎడ్లసైదులు, అనెగంటి.మీనయ్య, గుర్రంఏసు, దోరేపల్లి వెంకటేశ్వర్లు, చిట్టిమల్ల రమేష్,నాగేశ్వర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన జ్యోతిరావుఫూలే మహనీయులని మండలంలోని వివిధపార్టీల నాయకులు, పలుసంఘాల నాయకులు పేర్కొన్నారు.మండలకేంద్రమైన గరిడేపల్లి, లక్ష్మీపురంతో పాటు పలు గ్రామాల్లో జ్యోతిరావు ఫూలే జయంతిని టీడీపీ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్, మండల పరిషత్ కార్యాలయం అధికారులు, ఎంపీటీసీలు,వివిధ గ్రామాల సర్పంచులు, ఉపాధి హామి సిబ్బందితో పాటు వివిధ చోట్ల నిర్వహించిన కార్యక్రమంలో హుజుర్ నగర్ నియోజకవర్గ టిడిపి కన్వీనర్ మండవ వెంకటేశ్వర్లు గౌడ్, షెడ్యూల్ సంక్షేమసంఘం మండల అధ్యక్షులు పిట్ట బాబు, అంబేద్కర్ నగర అభివృద్ధి కమిటీ



మఠంపల్లిలో..

అధ్యక్షులు కొత్త రవి, ఉపసర్పంచు షేక్ సైదాబీ, మాజీ సర్పంచ్ తేరోజమ్మ,టీడీపీ మండలకన్వీనర్ కేసరి నాగయ్య, రాజమల్లు. నకిరేకంటి సైదులు, త్రిపురంజాన్‌రెడ్డి, ప్రధాని నాగయ్య,నకిరేకంటి రవి, మచ్చ రవి, నాగరాజు, నాగార్జున, పేరేస్, శ్రీను, బక్కయ్య, లక్ష్మీపురం గ్రామ సర్పంచు కుసుమ వెంకటమ్మ శ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచ్ జానకిరాములు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో..



హుజూర్‌నగర్‌లో..



నేరేడుచర్లలో...

నర్సింహులగూడెంలో రైతుసంఘం జెండావిష్కరణ

నవతెలంగాణ-మునగాల

అఖిలభారత రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండలంలోని నర్సింహులగూడెంలో మంగళవారం రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీరాములు ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బుర్రి శ్రీరాములు మాట్లాడు తూ అఖిలభారత రైతుసంఘం ఆధ్వర్యంలో రైతుల హక్కుల కోసం అనేక రైతాంగ పోరాటాలు నిర్వహించిందని చెప్పారు.రైతు వ్యతిరేక చట్టాలకు నిరసనగా రాబోయే రోజుల్లో రైతులను మమేకం చేస్తూ సమరశీల పోరాటం నిర్వ హిస్తామని పేర్కొన్నారు. దేశానికి ఎన్ని ముక రైతే అని చెప్పుకోవడం తప్ప రై తుకు వరగబెట్టింది ఏమీ లేదని బిజెపి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.రానున్న కాలంలో అఖిల భారత రైతుసంఘం ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై పోరాటాల నిర్వహిస్తామని చెప్పారు.రైతుసంఘం పోరాటాలకు ప్రజలు కార్మికు లు అండగా ఉండాలనిఅన్నారు.ఈ కా ర్యక్రమంలో రైతు సంఘం నాయకులు మండవ వెంకటాద్రి, రైతు సంఘం గ్రామ శాఖకార్యదర్శి సోమపొంగు గురువులు, మాజీ సర్పంచులు నందిపాటి వెంకయ్య, జూలకంటి కొండారెడ్డి, మాజీ ఎంపీటీసీ జూలకంటి విజయలక్ష్మి, పిడమర్తి అబ్రహం లింకన్,



సోమపొంగు ఈదయ్య, కాంపాటి అచ్చయ్య, పిడమర్తి డానియల్, కోట వెంకన్న, పోకల వెంకన్న, కొలికపంగు సందీప్, నందిపాటి గోపి తదితరులు పాల్గొన్నారు.



అఖిల భారత రైతు సంఘం 88వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-మఠంపల్లి

అఖిల భారత రైతు సంఘం 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలకేంద్రంలో సంఘం జెండాను సీనియర్ నాయకులు ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆవిష్కరి ంచారు.ఈ కార్యక్ర మంలో ప్రజాసంఘాల నాయకులు భూక్యా పాండు నాయక్, మాలోతుబాలునాయక్, సైదులు, సయ్యద్ రన్‌మియా, కంటు కోటయ్య చల్ల లింగయ్య,ఆర్.వినోద్, పొడిచెట్టి రాము, గొల్లపూడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫూలే జయంతి

నవతెలంగాణ-సూర్యాపేట

దేశంలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్య అందినప్పుడే జ్యోతిరావుపూలేకు నిజమైన నివాళులర్పించిన వారమవుతామని ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ



ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో...

జిల్లా కార్యదర్శులు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, బోయిళ్ల



టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో...

నవీన్ అన్నారు.మంగళవారం స్థానిక బీసీవసతి గృహంలో పూలే జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసానికిషోర్, బానోత్‌వినోద్, బి.శ్రీను,డి.సిద్ధు,జమ్మి, ఎల్లయ్య,మహేష్,రోహిత్,అరుణ్,అనిల్,వేణు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో...

మహాత్మా జ్యోతిబాపూలే గొప్ప సంఘ సంస్కర్త అని,ఆయన మార్గంలో మనమంతా నడవాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.సోమయ్య అన్నారు.స్థానిక కార్యాలయంలో పూలే చిత్ర పటానికి ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్‌కుమార్,కోశాధికారి జి.వెంకటయ్య,రాష్ట్ర ఆడిట్ కమిటీసభ్యుడు జె.యాకయ్య, ఎస్‌కె.సయ్యద్. వీరారెడ్డి, బి.పాపిరెడ్డి, వెలుగు. రమేష్, డి.లాలు,శ్రీనివాసాచారి,ఆర్.శ్రీను, డి.బాలాజీ,ఎన్.సైదా, బి.ఆనంద్,అల్లి.నాగయ్య, ఎస్.అంజయ్య, శ్రీనివాస్‌రావు, కె.రాఘవులు, ఎస్.రఘు పాల్గొన్నారు.



జీవన ఎరువులతో భూసార పరిరక్షణ

నవతెలంగాణ-గరిడేపల్లి

నేటి ఆధునిక వ్యవసాయంలో జీవన ఎరువుల వాడకం ద్వారా భూసారాన్ని పరిరక్షించుకోవచ్చని సీనియం కేవీకే శాస్త్రవేత్త, ఇన్‌చార్జికోఆర్డినేటర్ బి.లవకుమార్ తెలిపారు.మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇంటర్నిప్ విద్యార్థులకు జీవన ఎరువుల తయారీ, వాడకంపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.జీవన ఎరువుల వాడకం ద్వారా భూసారం పొందటమే కాక నాణ్యమైన దిగుబడులను సాధించవచ్చన్నారు. జీవన ఎరువులైన అజోస్పిరిల్లం, ఫాస్ఫో బ్యాక్టీరియా, పొటాష్ బ్యాక్టీరియాల తయారీ విధానాన్ని ఇంటర్నిప్ భాగంగా స్వయంగా ల్యాబ్‌లో ఒక నెలపాటు జీవన ఎరువుల తయారీని ప్రాక్టికల్‌గా నేర్చు కుంటున్నారని తెలిపారు. వీటిపై నేర్చుకున్న అనంతరరం జీవన ఎరువుల తయారీ చేపట్టి స్వయం ఉపాధి పొందటానికి అవకాశం ఉంటుందన్నారు.కేవీకే నన క్యారక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ్ వివిధ జీవన ఎరువులను తయారు చేయాటానికి అవసరమైన మీడియా, కల్చర్ ప్రిపరేషన్, మిక్సింగ్, స్టోరేజ్ ప్యాకింగ్లపై నెల రోజు ల పాటు పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండుసూర్ యూనివర్సిటీ విద్యార్థులు శివరామకృష్ణ, నాగునాయక్, సాయికృష్ణ, నితిన్, వాసురాయ్ తదితరులు పాల్గొన్నారు.

16న మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు అర్హత పరీక్ష

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలపరిధిలోని అనంతారం మోడల్‌స్కూల్‌లో 6 నుంచి 10 తరగతిలో ప్రవేశాలకు ఏప్రిల్ 16న అర్హత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ వేముల బాలరాజు మంగళవారం ప్రకటనలో తెలిపారు.ఆరవ తరగతిలో 100 సీట్లకు అర్హత పరీక్ష 16వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అదేవిధంగా 7, 8, 9 మరియు 10 వ తరగతిలో మిగిలిన సీట్లకు అర్హత పరీక్ష 16 వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించబడుతుందని,విద్యార్థులు హాల్‌టికెట్లు http://telanganams.cgg.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.విద్యార్థులందరూ నిర్ణయించిన సకాలానికి ప్రవేశ పరీక్షకు హాజరుకావాలని కోరారు.

కంటి వెలుగుతో పేదల జీవితాల్లో నూతన వెలుగులు

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో నూతన వెలుగులు నింపుతుందని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి,జెడ్పీటీసీ జీడిభిక్షం అన్నారు.సూర్యాపేట మండలపరిధిలోని యండ్లపల్లి గ్రామంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటగండ్ల జగదీశ్‌రెడ్డి ఆదేశానుసారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రజలందరూ ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో అమలవుతున్న ఈ కంటి వెలుగు కార్యక్రమం దేశానికి ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ శ్రీనివాస నాయుడు,సర్పంచ్ దండి సుగుణమ్మ, ఉపసర్పంచ్, ఎంపీటీసి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో...

పెన్‌పహాడ్ : వేలాది మందికి వెలుగునిస్తున్న పథకం కంటి వెలుగని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. మండలపరిధిలోని తంగెళ్ల గూడెంలో రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ప్రజలు కంటి వెలుగు పథకాన్ని వినియోగించుకోవాలని, కంటి పరీక్షలను నిర్వహించుకుని అవసరమైన వారు ఉచితంగా కంటి అద్దాలు పొందాలన్నారు.అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న మన ఊరు- మన బడి పనులను వారు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాదే ఈశ్వరమ్మ ధర్మయ్య, పీఏసీఎస్‌చైర్మెన్ వెన్న సీతారాంరెడ్డి, డాక్టర్ ప్రియాంక, మెడికల్ ఆఫీసర్ స్వాతి, ఆప్తమాలసిస్ట్ రత్నం, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి,ఉపసర్పంచ్ దేశగాని శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నరేష్, కాకనూరు నాగరాజు, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.



ఏఐకేఎంఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఏఐకేఎంఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి డేవిడ్‌కుమార్ పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణంలోని లాల్‌బంగ్లాలో అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24, 25 తేదీలలో సూర్యాపేటలో జరుగు ఏఐకేఎంఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య, ఉదయగిరి, మేకల కనకారావు, పారెల్లినాగయ్య, వీసాల వెంకటేశ్వర్లు, వి.నర్సింహారావు, దూదియా, టి.వెంకన్న, కోడి సైదులు, ఆదూరిశ్రీను,తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్డురోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డు గోవిందపురంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణపనులకు మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన రవి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దశల వారీగా పట్టణంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ జక్కులనాగేశ్వరరావు, 9వవార్డు కౌన్సిలర్ బొల్లెద్దు ధనమ్మ,16వ వార్డు కౌన్సిలర్ కారింగుల వెంకటేశ్వర్లు,వెంకన్న, పాశం నాగేంద్ర,రాజేష్, కిశోర్, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆయిల్‌ఫామ్ పంటను సాగుచేయాలి

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రభుత్వం కల్పించే రాయితీలను ఉపయోగించుకొని ఆయిల్‌ఫామ్ పంటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని అర్వపల్లి జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు.మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన రైతు అవగాహనా సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. నీటి వసతి కలిగిన రైతులు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని ఆయిల్ పంటలను సాగు చేయాలని, తద్వారా ఆర్థికంగా స్థిరపడాలని కోరారు.ఈ పంటలకు ప్రభుత్వం డ్రిఫ్,మొక్కలను రాయితీ ద్వారా ఇస్తుందన్నారు.వాటికి తోడు యాజమాన్య పద్ధతి కింద ఎకరానికి రూ.4200 చొప్పున నాలుగేండ్ల పాటు ఆర్థికసాయం అందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వైరబోయిన సునీతరామలింగయ్య,పతంజలి ఆయిల్‌ఫామ్ కంపెనీ ప్రతినిధి రంగుముత్యంరాజు,మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు హమీద్, ఉపసర్పంచ్ పులిచర్లప్రభాకర్, జిల్లా కిరణ్‌కుమార్,పృధ్వీ, కడారి నరేష్, పులిచర్ల కృష్ణమూర్తి, ప్రభు,రాజలింగం,పెద్దులు పాల్గొన్నారు.

ఇంటి వంటలకు పెరుగుతున్న ఆదరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

కరోనా అనంతరం సాధ్యమైనంత వరకు ఎక్కువ మంది ఇంటి వంటల పట్ల మొగ్గు చూపుతున్నారని, ఈ నేపథ్యంలో షీరో హోమ్ ఫుడ్ సంస్థ మహిళలకు ఒకే రుచి ..ఒకే రంగు, అలాగే శుచి శుభ్రత ఉండేలా శిక్షణ ఇచ్చి ఉభయ తెలుగు రాష్ట్రాలలో వందలాది కిచెన్‌లు ప్రారంభింపచేసి మహిళల స్వయం ఉపాధి అందిస్తున్న తీరు అమోఘం అని, షీరో ఫౌండేషన్ ఉచిత సెమినార్‌కు విచ్చేసిన అతిథులు మంగళవారం పేర్కొన్నారు. తెలుగు, తమిళ , ఉత్తరాది వంటకాలు వేగం గా తయారు చేసి ఆన్ లైన్ ద్వారా ఏ విధంగా తయారు చెయ్యాలి అనే అంశం పై మిర్యాలగూడ వాసవి భవన్‌లో షీరో హెూమ్ ఫుడ్ నిర్వహించిన సెమినార్ లో మెప్మా స్వయం సహాయక సంఘాల 73 మంది మహిళలు పాల్గొని అన్ని వివరాలను సమగ్రంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మెన్ తిరునగరి భార్గవ్ మాట్లాడుతూ ఇంటి వంటలకు పెరుగుతున్న ఆదరణ , ఆన్ లైన్ ద్వారా స్వయంఉపాదికి బాట వేసుకునే అంశాలపై అవగాహన కల్పించి వారిలో ఉత్సాహాన్ని కల్పించారు. కొన్ని వంటలకు మిర్యాలగూడ ఒక బ్రాండ్ అయ్యేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.షీరో సహకారాన్ని అందిపుచ్చుకొని ఆర్థికంగా స్థిరపడాలని మునిసిపల్ కమీషనర్ రవీంద్ర సాగర్ మహిళలకు విజ్ఞప్తి చేశారు.షీరో సంస్థ కన్వీనర్ వీస్ వర్మ పాకలపాటి మహిళల అనేక సందేహాలను సవివరం గా వివరించి మహిళల అభ్యున్నతికి టెక్నాలజీని వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతను తెలియచేశారు.సినీ గేయ రచయిత తైదాల బాపు షీరో అందిస్తున్న అవకాశాలని వివరిస్తూ తాను రచించిన సినిమా పాటలు పాడి ఉత్తేజపరిచారు.ఈ కార్యక్రమంలో మెప్మా డీఎంసీ కే.శివాజీ , మిర్యాలగూడ టీఎంసీ పి.బక్కయ్య మెప్మా సిబ్బంది శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ముకుమ్మడిగా రాజీనామాలు

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

జూలూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం డైరెక్టర్లు 9 మంది మూకుమ్మడిగా రాజీనామా పత్రాలను మంగళవారం జిల్లా డీసీవో అందజేశారు సందర్భంగా పలువురు డైరెక్టర్లు మాట్లాడుతూ జూలూరు పిఎసిఎస్ చైర్మన్ సీఈవో చేస్తున్న అవినీతి గురించి ఎనిమిది నెలల క్రితం విచారణ జరిపి నివేదిక వచ్చిన తర్వాత కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదు ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వారిపై చర్యలు తీసుకోవాలని అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని అట్టి డబ్బులు రికవరు చేసే రైతు ఖాతాలకి జమ చేయాలని పలుమార్లు పిఎసిఎస్ లో జరిగిన అవినీతిపైన గతంలో రైతులతో కలిసి రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పిఎసిఎస్ ముందు ధర్నా నిర్వహించిన అధికారులు ప్రజాప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం రైతులు నష్టపోతున్న ఉద్దేశంతోనే ఈరోజు రాజీనామా చేసినట్లు డైరెక్టర్లు తెలిపారు వెంటనే అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలన మాకు ఎలాంటి న్యాయం జరగలేదు మేము ముక్కుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వాకిటి మల్లారెడ్డి భారతమ్మ ఫకీరు జంగారెడ్డి రాంరెడ్డి బుచ్చిరెడ్డి జంగయ్య బాలకృష్ణారెడ్డి అందెల జ్యోతి పున్నయ్య తదితరులు పాల్గొన్నారు .

పైల వాసుదేవరావు 13వ వర్థంతి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో మంగళవారం సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో సీపీఐ ఎంఎల్ సీనియర్ నాయకులు పైల వాసుదేవరావు 13వ వర్థంతి పురస్కరించుకొని, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమలో జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి, అఖిల భారత రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడవయ్య, టంగుటూరి సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి, మర జోడు సిద్దేశ్వర్, నేరేడు స్వామి ,పంజాల మురళి, బుడిగే లక్ష్మయ్య, ఎలగందుల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

నేడుమండలకేంద్రానికిప్రభుత్వ విప్ రాక

నవతెలంగాణ -ఆత్మకూర్ ఎం

మండల కేంద్రంలో నిర్మించిన 48డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు కోసం నేడు మండల కేంద్రానికి ప్రభుత్వ విప్ గొంగడి సునీతమహేందర్ రెడ్డి రానున్నట్టు బీఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ స్థానిక ఎంపీటీసీయాస కవిత ఇంద్రారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ- ఆత్మకూర్ ఎం

మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం యాదగిరిగుట్టలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ ఘనగాని మాధవి మల్లేశం గౌడ్ గ్రామ పెద్దలు వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పల్లెపహాడ్, పారుపల్లి ఎక్స్ రోడ్ నుండి పోతిరెడ్డిపల్లి మీదుగా రహీంఖాన్ పేట్ వరకు బీటి రోడ్డు ఏర్పాటు చేయాలి,గ్రామంలోని దళితులకు దళిత బంధు పథకాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కు మల్లారెడ్డినాయకులు ఎర్ర వెంకట్ రెడ్డి, ఇంద్రాల రాజయ్య, భగవంతు, ఇంద్రాల బిక్షం, ఇంద్రాల ఎల్లయ్య, ఏనిత్తుల జహంగీర్, కోల శ్రీశైలం గౌడ్, కొలిశెలిమి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రమౌళిని పరామర్శించిన వీరేశం

నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు కు చెందిన చంద్రమౌళి అనారోగ్యంతో భాదపడుతు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

గొర్రెల పంపిణీ పథకంలో నగదు బదిలీ చేయాలి

జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు

నవతెలంగాణ- యాదగిరి గుట్ట



గొర్రెల పంపిణీ పథకంలో నగదు బదిలీ చేయాలని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని కోరారు. మంగళవారం గొర్రెల మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వరంలో యాదగిరిగుట్టలోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమల ఆర్థికాభివృద్ధి కోసం గొర్రెల పంపిణీ పథకం 2017లో ప్రవేశ పెట్టిందన్నారు.ఇందులో భాగంగా ఇప్పటివరకు జిల్లాలో 18354 మంది గొల్ల,కురుమలకు 385434 గొర్రెలు పంపిణి చేశారన్నారు.ఇప్పటివరకు ఇచ్చిన యూనిట్లలో అక్రమాలు జరిగి మధ్య దళారులు మరియు కొంత మంది పశువైద్య అధికారులు లాభపడ్డారన్నారు.ఇటీవల మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద అక్కడి గొల్ల కురుమల అకౌంట్లలోకి నగదు బదిలీ చేశారన్నారు.న జిల్లాలో రెండవ విడతలో భాగంగా 15392 మంది లబ్ధిదారులకు 323232 గొర్రెలు రావల్సి ఉందని, మన జిల్లాలో మిగిలిన లబ్ధిదారులకు నగదు బదిలీ ప్రవేశపెట్టాలని,మొదటి విడతలో వలె దళారుల ప్రమేయం లేకుండా అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, నచ్చిన గొర్రెలు ఇష్టమొచ్చిన చోట కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పించాలని,ప్రభుత్వం గొర్రెల పంపిణీ కోసం వేసే కమిటీలో పశుసంవర్ధక శాఖ అధికారులు ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.కమిటీలో వెటర్నరీ డాక్టర్లు లేకపోతే గొర్రెల నాణ్యత, జాతి,ఆరోగ్యం,వయసు నిర్ధారణ జరగక లబ్ధిదారులకు నష్టం జరిగే అవకాశం ఉందన్నారు.కావున గొల్లకురుమల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించేలా తమరు కృషి చేసి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా జిల్లా ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం,మద్దెపురం బాలనర్సయ్య,జిల్లా కమిటీ సభ్యులు కసరబోయిన చంద్రయ్య మన్నెబోయిన రాజలింగం పాల్గొన్నారు.

అంటరానితనంపై పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి ఫూలే

నవతెలంగాణ- బీబీనగర్



అంటరానితనం పై పోరాటం చేసి వెనుకబడిన వర్గాల మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో పాటు కొండమడుగు, రాఘవాపురం, వెంకిర్యాల గ్రామాలలో ఘనంగా నిర్వహించినారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అశోక్ రెడ్డి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యెర్కల సుధాకర్ గౌడ్ పూలే చిత్రపటానికి పూలమాలేసి నివాళు లర్పించారు, పోచంపల్లి కుడలి వద్ద ఏర్పాటు చేసిన పూలే చిత్రపటానికి వివిధ పార్టీల నాయకులు, వివిద కుల సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగళ్ రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుర్వి జంగయ్య గౌడ్, పంజాల రామాంజనేయులు గౌడ్, సురకంటి జంగారెడ్డి, సోం రమేష్, ఈసారపు అచ్చయ్య గౌడ్, పిట్టల అశోక్, బండారు శ్రీరాములు, గాడి శ్రీనివాస్, దయానంద్ చారి, పంజాల సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

ఆత్మకూర్ఎం : మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం గౌడ్, తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ జయలక్ష్మి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జన్నాయికో డే నగేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు గణేష్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలువేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు కే నరేందర్ గుప్తా ఎంపీడీవో యాదగిరి ఆర్ ఐ సిహెచ్ యాదగిరి ఏపీవో రమేష్ నాయకులు పాపయ్య, శ్రీశైలం గౌడ్,అశోక్, శ్రీశైలం,యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : బహుజన సమాజ్ పార్టీ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు బాసాని మహేందర్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 197 వ జయంతి సందర్భంగా , భువనగిరి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌చార్జి బండారు రవివర్ధన్ మాట్లాడుతూ మాట్లాడారు. అజ్ఞానమంతమైన సమాజానికి జ్ఞానం అందించిన మహెూన్నతమైన మహనీయుడు ఈ కార్యక్రమం లో. జిల్లా అధ్యక్షులు ఉప్పల జహంగీర్ , జిల్లా మహిళా కన్వీనర్లు కొమ్ము సరిత,పశునది సంతోష, అసెంబ్లీ ఉపాధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్, అసెంబ్లీ కోశాధికారి బండారు జహంగీర్, అసెంబ్లీ బివిఎఫ్ కన్వీనర్ సిలివేరు మహేందర్, అసెంబ్లీ మహిళా కన్వీనర్ లావణ్య, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ సుమన్, తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండలంలో బీసీ సంక్షేమ సంఘం,బిజెపి, గ్రామపంచాయతీ,ప్రభుత్వ కార్యాలయంలో జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాల్లు అర్పించారు.అనంతరం వృద్దులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు విరమళ్ల కార్తిక్, గొల్లేపల్లి లక్ష్మణ్ గౌడ్,సిలివేర్ అంజయ్య, ఉప్పల లింగస్వామి,సురివి యాదయ్య గౌడ్, ఏపూర్ సతీష్,రాచకొండ రమేష్,ఏరోళ్ల వెంకటేష్,గోసుకొండ రవి,బద్దుల కృష్ణ కుమార్,వెంకటాచారి,తెలంగాణ బిక్షం, ఏర్పుల అంజమ్మ సిలివేర్ శంకర్,పాలకూర సతీష్,రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని బండకొత్తపల్లి గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే 196 వ జయంతి వేడుకలు గోపాల్ దాసు విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పూలే చిత్ర పటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరైన సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు దార సైదులు మాట్లాడుతూ సమాజంలో కుల వివక్షత,అతరానితనం,బడుగు బహీనవర్గాల హక్కులు,మహిళలకు విద్యావకాశాలు కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ గోపాల్ దాసు భిక్షమమ్మ,కోలుకొండ రాములు,సీడబ్ల్యూసీ మెంబర్ కునగళ్ల మల్లేష్,ఎస్ఎంసీ చైర్మన్ గోపాల్ దాసు రేణుక, లక్ష్మయ్య,రస్తాపురం యాదగిరి,విక్రమ్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి బీజేపీబీసీ మోర్చా ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పి ఏ సిఎస్ చైర్మెన్ కాకల్ల ఉపేందర్, స్థానిక ఎంపీటీసీ దాచేపల్లి రాజు, బిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ -చిట్యాల టౌన్



రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తున్నది రైతు సంఘమేనని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ అన్నారు. అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్)88 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం రైతు సంఘం జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని రైతులు పోరాడిన ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, రైతు సంఘం మండల అధ్యక్షులు లడే రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు నారబోయ్న శ్రీనివాసులు, శీలా రాజయ్య, రుద్రారపు పెద్దులు,అక్కనపల్లి నాగయ్య, గుడిసె లక్ష్మి నారాయణ, కడగంచి నర్సింహ, పి సురేష్, రమేష్, శ్రవణ్, రాములు పాల్గొన్నారు.

తెలంగాణ కంటి వెలుగు దేశానికి వెలుగు

నవతెలంగాణ-దేవరకొండ

రాష్ట్రంలో చేపడుతున్న కంటివెలుగు కార్యక్రమం దేశానికి వెలుగు అని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.మంగళవారం పట్టణంలోని 18 వ వార్డులో కంటి వెలుగును ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.భౌతికంగా చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాదించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటి వెలుగు అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ చేస్తున్న కంటి వెలుగు ఉద్యమంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింమ, కౌన్సిలర్ వీరమని అంజిగౌడ్, కమిషనర్ వెంకటయ్య, పొన్నబోయిన సైదులు, జయప్రకాశ్ నారాయణ,బొడ్డుపల్లి కృష్ణ,తౌఫిక్‌కాద్రి, విజయ్, సయ్యద్, లింగమయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో

నవతెలంగాణ-నాగార్జునసాగర్

పెద్దవూర మండలపరిధిలోని నాగార్జునసాగర్ పైలాన్‌కాలనీ శ్రీ వేమూరి అభిరామేశ్వర ఉన్నత పాఠశాలలో మంగళవారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని సీడీపీఓ గంధం పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టనివ్వాలని, ఎదగ నివ్వాలని,చదివించాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించి ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గౌస్యభేగం, ఉపాధ్యాయులు రవికుమార్ ,రవీంద్రకుమార్, శంకరయ్య, నాగపద్మ రమణ, స్పందన, కోటేశ్వరి, ఉమా, శారద, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.